

(VIJAYAM TELUGU DAILY)


# విజయం

అక్షర సమరానికి నాంది..

Published From: TELANGANA | ఎడిటర్: పెంద్ర అంజయ్య | శుక్రవారం, 19 ఏప్రిల్, 2024 | సంపుటి: 04 | సంచిక: 201 | పేజీలు: 08


# 3 విడతల్లో ప్రచారం

- 14 సీట్లలో గెలుపు లక్ష్య సాధనపై రేవంత్ దృష్టి
- పార్టీలో పట్టు నిరూపించు కోవాలనే పట్టుదలతో ముందుకు
- నేటి నుంచి మొదలుకానున్న రాష్ట్ర పర్యటన
- ఒకవైపు అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి హాజరు
- మరోవైపు బహిరంగ సభల్లో పాల్గొనేలా షెడ్యూల్ ఖరారు!



హైదరాబాద్:

లోక్సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేయడంపై ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. 14 సీట్లు గెలుచుకోవడమే లక్ష్యమని చెబుతున్న సీఎం అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. లక్ష్యం మేరకు సీట్లను గెలుచుకోవడం ద్వారా పార్టీలో తన పట్టు నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్నట్లు చెబుతున్నారు. వచ్చే నెల 13న పోలింగ్ నేపథ్యంలో 11వ తేదీ వరకు ప్రచారం నిర్వహించుకునే వీలుంది. ఈ నేపథ్యంలో ప్రచార పర్వాన్ని మూడు విడతలుగా చేపట్టాలని భావిస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలోని 17 పార్లమెంటు సీట్లకు గాను మూడు దఫాల్లో 14 ప్రాంతాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిసింది. మధ్యలో జాతీయ నాయకులతో కూడా ప్రచారం చేయించే ఆలోచనతో ఉన్నారు.



## ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా

- ఈ కేసులో ఫైల్ చేసేందుకు తగిన సమయం కోరిన తెలంగాణ తరపున న్యాయవాది
- సెలవుల తర్వాత విచారణ జరపాలి చంద్రబాబు తరపు న్యాయవాది
- తదుపరి విచారణ జూలై 24కి కోర్టు వాయిదా
- చార్జిషీట్లో చంద్రబాబు పేరును 22 సార్లు ఏసీబీ ప్రస్తావన
- 2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నం

న్యూఢిల్లీ

మళ్లీ వాయిదాలు ఇవ్వం.. ఇదే చివరి అవకాశం అని ఓటుకు నోటు కేసు విచారణలో చంద్రబాబుకు, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కేసు ప్రారంభం కాగానే విచారణ వాయిదా వేయాలని చంద్రబాబు, తెలంగాణ ప్రభుత్వ న్యాయవాదులు కోరడంతో కేసు విచారణ జూలై 24కి

# రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్దే

- 104 సీట్లున్న బీఆర్ఎస్ను పడగొట్టేందుకు ప్రయత్నం..!
- 64 సీట్లున్న కాంగ్రెస్ను బీజేపీ బతకనిస్తుందా..? : కేసీఆర్
- రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే
- గట్టిగా పోరాడితే లోక్సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు
- ఉద్యమ కాలం నాటి కేసీఆర్ను మళ్లీ చూస్తారు
- లోక్సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది
- కాంగ్రెస్పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది



హైదరాబాద్


బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 104 మంది ఎమ్మెల్యేలున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ యత్నించింది. 64 మందే ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీని బతకనిస్తుం దా..? అని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు.



## సంపన్నుల గుప్పిట్లో దేశ సంపద కేంద్రీకరణ

- మన రైతులు సాయం కోసం అరుస్తున్నారు
- యువత ఉద్యోగాల కోసం పాకులాడుతున్నారు
- ఈ పరిస్థితిల్లో మనం సూపర్ పవర్ కాగలమా
- భారత్ వైవిధ్యతను కాంగ్రెస్, యూడీఎఫ్ ఆమోదిస్తాయి
- తాము భిన్న భాషలను, భిన్న సంస్కృతులను, భిన్న చరిత్రను గౌరవిస్తాం
- కాంగ్రెస్ నేత రాహుల్

## రాహుల్ గాంధీకి ధైర్యం లేదు



- అక్కడ ఓటమి చవిచూసిన తరువాత కేరళకు వలస వెళ్లారని
- పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు వామపక్షాలు, కాంగ్రెస్‌లు ప్రయత్నిస్తున్నాయి
- సీఏఏ చట్టం వల్ల ఎవరి పౌరసత్వం ప్రభావితం కాబోదు
- రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు

## తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలి

- బీజేపీకి రూ.500 కోట్లు ఇచ్చినందుకే శరత్ చంద్రారెడ్డికి బెయిల్
- బాండ్ల విషయంలో బీజేపీ సమర్థించుకుంటున్న తీరు గర్హనీయం
- అవినీతి డబ్బు పార్టీలకు వస్తే అది నీతివంతంగా మారిపోతుందా?
- తెలంగాణ ప్రయోజనాలకు బీజేపీ సహకరించలేదు.
- రాముడి పేరు మీద రాజకీయం చేస్తున్నారు
- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్

బీజేపీకి ఐదు వందల కోట్లు ఇచ్చినందుకే అరెస్టయిన అరబిందో డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి బెయిల్ మంజూరైందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాండ్ల విషయంలో బీజేపీ సమర్థించుకుంటున్న తీరు గర్హనీయమన్నారు. అవినీతి డబ్బు పార్టీలకు వస్తే అది నీతివంతంగా మారిపోతుందా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు బీజేపీ సహకరించలేదన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.



# అభ్యర్థులు ఇవి పాటించాల్సిందే

- ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ దాఖలు చేయవచ్చు...
- 24లోగా ప్రింట్ అందించాలి: వికాస్‌రాజ్
- నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను జాగ్రత్తగా నింపాలన్న ఈసీ
- ఒక్కో అభ్యర్థి మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చునని వెల్లడి
- నామినేషన్ వేసేటప్పుడు ఐదు ఫొటోలు ఇవ్వవలసి ఉంటుందని వెల్లడి
- ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చు
- పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచింది
- ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర పోలీసులు, 444 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 160 కేంద్ర సంస్థల బలగాలు..
- తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

హైదరాబాద్:

లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. నేడు(గురువారం) నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ పేపర్ల దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్‌లోకి వచ్చిన తర్వాత బయటకు వెళ్లటానికి వీలు లేదని



# రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే

-మొదటి పేజి తరువాయి

ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు.

**ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు..**

లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేయాలి..**

రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

**22 నుంచి రోడ్డు షోలు..**

బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు



ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

**రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి.**

రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

**కవిత అరెస్టుపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమం అని పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూల్చేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించాడని కేసీఆర్ తెలిపారు. బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి ఆయనకు నోటీసులు పంపామని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన మోదీ.. బీఆర్ఎస్‌పై కక్ష కట్టారు. కవితపై ఎలాంటి కేసు లేదు.. కక్ష కట్టి అరెస్టు చేశారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారని కేసీఆర్ స్పష్టం చేశారు.

# అభ్యర్థులు ఇవి పాటించాల్సిందే

-మొదటి పేజి తరువాయి

ఆదేశించారు. అభ్యర్థి ఎక్కడ నామినేషన్ వేయాలో అక్కడే వేయాలని.. ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లిచాలన్నారు. షెడ్యూల్డ్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ A,B లు సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు.

నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ వేసే ముందు రోజు కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్‌లో చూపించాల్సిందేనని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఈ ఎన్నికల్లో ఉపయోగించడానికి వీలు లేదని సూచించారు. నేడు(గురువారం) 48 నామినేషన్లు రాగా... 42 మంది అభ్యర్థులు దాఖలు చేశారని తెలిపారు.

ఈవీఎంలు, వీవీప్యాట్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. 19 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఒక నోడల్ అధికారి ఈసీఐ నియమించిందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఎంపీ స్థానాల పరిధిల్లోని 51 అసెంబ్లీ స్థానాల్లో భారీగా నగదు ఖర్చు అయినట్లుగా గుర్తించామని అన్నారు. ఎన్నికల



సిబ్బంది పార్లమెంట్ ఎన్నికలపై గట్టి నిఘా ఉంచిందని చెప్పారు. ఎన్నికల విధులకు 204 అంతర్రాష్ట్ర పోలీసులు, 444 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 160 కేంద్ర సంస్థల బలగాలు.. ఇప్పటికే మరో 60 కంపెనీల బలగాలు తెలంగాణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 16మంది నోడల్ అధికారులు ఉన్నారని... 2లక్షల 94వేల మంది పోలింగ్ స్టాప్ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు తమకు పలువురు అభ్యర్థులపై 2వేల ఫిర్యాదులు వచ్చాయని.. ఎంసీసీవైయిలైజైషన్‌లో 4వేల FIRలు నమోదయ్యాయని చెప్పారు. వేసవి కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. మెడికల్ టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తెలంగాణలో మొత్తం 3కోట్ల 31లక్షల మంది ఓటర్లు ఉండగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే ఈ ఎంపీ ఎన్నికలకు మహిళా ఓట్లు మరింతగా పెరిగాయని వివరించారు. 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు దాదాపు 10 లక్షల మంది ఉన్నారని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నవారు ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ దాఖలు చేయవచ్చునని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లను జాగ్రత్తగా నింపాలన్నారు. ఒక్కో అభ్యర్థి మూడు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చునని తెలిపారు. నామినేషన్ వేసేటప్పుడు ఐదు ఫొటోలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఆన్ లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేసిన వారు ఈ నెల 24వ తేదీలోగా ప్రింట్ తీసుకొని అందించాలని స్పష్టం చేశారు. నాలుగో విడత ఎన్నికలకు తొలిరోజు నామినేషన్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానానికి ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, మెదక్ నుంచి రఘునందన్ రావు నామినేషన్లు దాఖలు చేశారు. వీరు ముగ్గురు బీజేపీ అభ్యర్థులు. నాగర్ కర్నూల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి, మెదక్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# దూరమౌతున్న కేడర్... నిలబెట్టుకొనేదలా...

హైదరాబాద్/వరంగల్

బీఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని అధిష్టానం పదేపదే చెబుతున్నా ఆ దిశగా అడుగు ముందుకు పడటం లేదు. పార్టీకి గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పూర్తిస్థాయి కమిటీలు లేవు.. జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించినా కేడర్‌కు శిక్షణ కార్యక్రమాలు చేపట్ట లేదు. దీంతో పార్టీ కార్యాలయాలన్నీ నిరూపయోగంగానే మారాయని పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ నిర్మాణంపై దృష్టిసారించలేదు. గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయలేదు. దీంతో అధికారం కోల్పోగానే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలంతా ఇతర పార్టీల్లోకి వలస వెళ్తున్నారు. దీంతో గ్రామస్థాయిలో పార్టీ ఖాళీ అవుతుంది. దీనిని నివారించేందుకు గ్రామస్థాయి నుంచి కమిటీలు, అనుబంధ కమిటీలు వేసి, శిక్షణ కార్యక్రమాలు చేపడితేనే పార్టీ బలోపేతంతో పాటు పునర్ నిర్మాణం జరిగి పార్టీ మనుగడ ఉంటుందని, లేకుంటే కష్టమేనని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ పటిష్టతకు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది బీఆర్ఎస్ పార్టీని 2001లో స్థాపించారు. నాటి నుంచి 2014వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని కొనసాగించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కానీ ఏనాడూ కూడా పార్టీ కేడర్ కు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయలేదని పార్టీ నేతలే పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చినవారు... పార్టీలో ఉన్నవారితో కలిసి గ్రామస్థాయిలో బలంగా ఉన్నామని చెప్పారు. రెండేళ్ల క్రితం పార్టీ సభ్యత్వాలు సైతం చేసి అత్యధిక సభ్యత్వాలు ఉన్నపార్టీ బీఆర్ఎస్ అని పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.కానీ పార్టీ పటిష్టతపై మాత్రం దృష్టిసారించలేదు. గ్రామశాఖ అధ్యక్షుడిని మాత్రమే నియమించి పూర్తి స్థాయి కమిటీలతో పాటు అనుబంధ కమిటీలను సైతం నియమించలేదని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలని, సోషల్ మీడియా కమిటీని సైతం నియమించి యాక్టీవ్ గా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదిశగా చర్యలు చేపట్టలేదని సమాచారం. అదే విధంగా మండల, నియోజకవర్గ కమిటీలు కూడా లేవు. అదే విధంగా జిల్లా కమిటీ అధ్యక్షులను మాత్రమే నియమించారు. పూర్తి జిల్లా కమిటీలతో పాటు అనుబంధసంఘాల కమిటీలు వేయలేదు. గతంలో వేసిన కమిటీలే ఇంకా కొనసాగుతున్నాయి. మరోవైపు గ్రామస్థాయి నుంచి పార్టీలో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్యేకు అనుకూలంగా, మొదటి నుంచి పనిచేస్తున్న వారు మరోవర్గంగా ఉన్నారు. ఎమ్మెల్యే అనుకూలవర్గానికే గ్రామకమిటీ అధ్యక్షుడిగా నియమించడంతో మిగతావారంతా గుర్రుగా ఉండటంతో కొన్ని కమిటీలను వేయలేదని సమాచారం. ఇదే పరిస్థితి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కొనసాగుతోంది. ఆ గ్రూపులే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నూతన రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు ప్రారంభించినప్పటికీ ఎవరికైనా కమిటీలో అవకాశం రాకపోతే వ్యతిరేకత వస్తుందని భావించి వెనక్కి తగ్గినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర కమిటీలో 67 మంది సభ్యులతో జంబో కమిటీ ఉంది. ఆ కమిటీలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కీలక సీనియర్ నేతలకు మాత్రమే అవకాశం కల్పించారు. పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడితో సహా 20 మంది ప్రధాన కార్యదర్శులు, 33 మంది కార్యదర్శులు, 12 మంది సంయుక్త కార్యదర్శులున్నారు. ఆ కమిటీలో సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన కేకే పార్టీ మారారు. సీనియర్ నేతలు మంద జగన్నాథం, కడియం శ్రీహరి, మధన్ రెడ్డి, పి.రాములు, బీబీపాటిల్, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఇలా పలువురు రాష్ట్రకమిటీలో ఉండగా ప్రస్తుతం వారంతా పార్టీ మారారు. వీరి పోస్టులు ఖాళీ అయ్యాయి. నూతనంగా కమిటీని వేస్తే తమకు చోటుదక్కుతుందని పలువురు ఆశిస్తున్నారు. కానీ ఆదిశగా చర్యలు చేపడుతారో... లేదో చూడాలి.పార్టీ కేడర్‌ను ఎప్పటికప్పుడు యాక్టీవ్ చేసేందుకు పార్టీ అధిష్టానం అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించింది. నియోజకవర్గాల వారీగా నేతలకు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొంది. నిర్మించిన కార్యాలయాలు నిరూపయోగంగా మారాయి. శిక్షణ మాటలకే పరిమితం అయింది. పార్టీ కేడర్‌కు మార్గనిర్దేశం చేసే నాయకుడే కరువయ్యారని, పార్టీ ఏం చేపడుతుందో అర్థం కావడం లేదని, మనోధైర్యం నింపే పార్టీ నేత కరువయ్యారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా



-మొదటి పేజి తరువాయి

కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో ఫైల్ చేసేందుకు తగిన సమయం కావాలని తెలంగాణ తరపున న్యాయవాది కోరగా, సెలవుల తర్వాత విచారణ జరపాలని చంద్రబాబు తరఫు న్యాయవాది కోరారు. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని పిటిషన్ దాఖలైంది. చార్జిషీట్‌లో చంద్రబాబు పేరును 22 సార్లు ఏసీబీ ప్రస్తావించింది. అయినా చంద్రబాబు పేరు నిందితుడిగా తెలంగాణ ఏసీబీ చేర్చకపోవడాన్ని ప్రశ్నిస్తూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌పై జస్టిస్ సుందరేష్, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం విచారణ జరిపింది.

2015లో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ఎర చూపి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు చంద్రబాబు ప్రయత్నించారు. ఈ వ్యవహారాన్ని తెలంగాణ ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌ను టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రబాబు ప్రలోభ పెట్టారు. ఫోన్లో మాట్లాడిన ఆడియోను ఏసీబీ బయటపెట్టింది. "మనోళ్లు బ్రీఫ్డ్ మీ" వాయిస్ చంద్రబాబుదేనని ఫోరెన్సిక్ నిర్ధారించింది.

**ఓటుకు కోట్లు కేసులో చంద్రబాబుకు శిక్ష తప్పదు: ఎమ్మెల్యే ఆర్కే**

కేసు విచారణ అనంతరం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సాక్షి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, రేవంత్ రెడ్డి మరోసారి కుమ్మక్కయ్యారని మండిపడ్డారు. కేసు వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరిందని, ఇదే చివరి అవకాశమని, మళ్లీ వాయిదాలు ఇచ్చేదిలేదంటూ సుప్రీంకోర్టు జూలై 24కు కేసు వాయిదా వేసిందని వివరించారు. ఒక ఓటుకు ఐదు కోట్లు బేరం పెట్టుకున్న చంద్రబాబు ఆడియో బయటపడింది. 50 లక్షలు ఇస్తూ పట్టుబడ్డ వ్యక్తి రేవంత్ రెడ్డి. ప్రపంచమంతా చూస్తుండగానే డబ్బు ఇచ్చారు. అన్ని సాక్షాలు ఉన్న ఈ కేసు ముందుకు సాగకపోవడానికి కారణం వ్యవస్థలను మేనేజ్ చేయడమే. ఏడేళ్ల నుంచి కేసు ముందుకు నడవకుండా రకరకాల కారణాలతో సాగదీస్తున్నారు. సుప్రీంకోర్టు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. రాబోయే రోజుల్లో చంద్రబాబుకు ఈ కేసులో శిక్ష తప్పదు" అని ఎమ్మెల్యే ఆర్కే చెప్పారు.

## తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలి



-మొదటి పేజి తరువాయి

వేములవాడ, కొండగట్టు ప్రసాదం స్కీం కింద ఒక్క రూపాయి అయినా ఆయిన తీసుకు వచ్చారా అని ప్రశ్నించారు. రాముడి పేరు మీద రాజకీయం చేస్తున్నారని పొన్నం మండిపడ్డారు. రాముడిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఒకవేళ తాను రాముడి గురించి తప్పుగా ఏమైనా మాట్లాడినట్టు బీజేపీ ఎంపీ బండి సంజయ్ నిరూపిస్తే తాను సజీవ దహనానికి సైతం సిద్ధమన్నారు. తాము రాముడిని ఆరాధిస్తాం కానీ రాజకీయాలు చేయబోమని తెలిపారు. తెలంగాణలో ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పొన్నం వ్యాఖ్యానించారు.

## నిప్పుల కొలిమిని తలపిస్తున్న కోల్ బెల్ట్



మంచిర్యాల: సాధారణంగానే సింగరేణి ఏరియాలో ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుంది.ఇక ఎండాకాలంలో ఈ ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది. ప్రస్తుతం ఎండలు మరింత తీవ్రతరమయ్యాయి. భానుడు మంటలు మండిస్తున్నాడు. ఉదయం 8 గంటలకే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నారు. ఇక మధ్యాహ్న సమయంలో అయితే భగభగ మండిపోతున్నాడు. ఇక సాధారణ ప్రాంతాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఎలా ఉంటుంది? ప్రస్తుత తరుణంలో కోల్ బెల్ట్ నిప్పుల కొలిమిని తలపిస్తోంది. సింగరేణి ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరాయి. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల్లో మరో రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉన్నాయి. భానుడి తాపానికి కార్మికులు విలవిల్లాడుతున్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో పని వేళలు మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# 3 విడతల్లో ప్రచారం

రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న కేరళలోని వయనాడ్ నియోజకవర్గంలో రెండురోజుల పర్యటన ముగించుకొని హైదరాబాద్ వటిచన రేవంత్రెడ్డి శుక్రవారం నుంచే తన కార్యాచరణ ప్రారంభిస్తున్నారు. వీలైనంత మేరకు పార్టీ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని భావిస్తున్నారు.. మహబూబ్ నగర్ నుంచి మొదలు తన సొంత జిల్లా మహబూబ్నగర్ పార్లమెంటు స్థానంలో పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి విజయాన్ని రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలకు 12 మంది కాంగ్రెస్ వారే ఉండడం, బీజేపీకి చెందిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డితో పాటు పార్లమెంటు పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పలువురు కాంగ్రెస్లో చేరిన నేపథ్యంలో భారీ మెజారిటీతో ఈ స్థానాన్ని దక్కించుకునేలా వ్యూహరచన చేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం వంశీచంద్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమానికి ఆయన హాజరు కాను- న్నారు. కాగా సాయంత్రం మహబూబాబాద్లో జరిగే బహిరంగసభలో సీఎం పాల్గొననున్నారు. మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కూడా శుక్రవారమే నామినేషన్ వేయనున్నారు.

# కోతుల నుంచి సోకుతున్న బి వైరస్ ఇన్ఫెక్షన్, కోతుల జోలికి పోకండి



కోతుల నుండి బి వైరస్ ఇన్ఫెక్షన్ కారణంగా ఒక వ్యక్తి ఐసీయూలో చేరాల్సి వచ్చింది. అప్పటినుంచి ఈ బి వైరస్ ఇన్ఫెక్షన్ పై మళ్లీ చర్చలు మొదలయ్యాయి. కోతుల ద్వారా ఈ వైరస్ ఎలా సోకుతుందో తెలుసుకోండి.హాంగ్ కాంగ్ దేశానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తిని ఓ కోతి కరిచింది. దీనివల్ల అతనికి బి వైరస్ ఇన్ఫెక్షన్ సోకింది. ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. అది బి వైరస్ ఇన్ఫెక్షన్ అని తెలిసాక ఆ ఇన్ఫెక్షన్ గురించి మళ్ళీ చర్చలు మొదలయ్యాయి. ప్రపంచంలో ఇతనే బి వైరస్ ఇన్ఫెక్షన్ బారిన పడిన తొలి వ్యక్తి అనే అనుమానం వచ్చింది. కానీ యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం 1932 నుండి ఇప్పటివరకు యాభై B వైరస్ కేసులు నమోదైనట్టు తెలిసింది.తొలి B వైరస్ కేసు ఇదే

తొలిసారిగా ఒక యువ వైద్యుడిని ఓ కోతి కరిచింది. అప్పుడు అతనికి ఈ వైరస్ సోకింది. కోతి కరిచిన ప్రదేశంలో గాయం నయమైంది, కానీ నాడీ సంబంధిత అనారోగ్యాలు, శ్వాసకోశ వైఫల్యం వంటివి జరిగాయి. దీంతో ఆ వైద్యుడు మరణించాడు. అప్పుడు ఈ వైరస్ ఇన్ఫెక్షన్ పై అధ్యయనాలు మొదలయ్యాయి. అప్పటినుంచి కోతులు కరవడం వల్ల కొందరిలో ఈ B వైరస్ ఇన్ఫెక్షన్ కనిపించింది. కానీ ఇది చాలా అరుదుగా... ప్రపంచం మొత్తం మీద కేవలం 50 మందికే సోకింది.

ఏమిటి B వైరస్ ఇన్ఫెక్షన్?

బి వైరస్ లేదా హెర్పస్ బి వైరస్ అని కూడా ఈ ఇన్ఫెక్షన్ ను పిలుస్తారు. అలాగే మకాసిన్ హెర్పెస్వైరస్ అని కూడా అంటారు. ఇది తొలిసారిగా మకాక్ అనే జాతి కోతులలో కనిపించింది. ఈ కోతులు కరిస్తే ఈ వైరస్ సోకే అవకాశం ఉంటుంది. కరవడమే కాదు అవి గోళ్ళతో రక్కినా దాని శరీరంలోని ద్రవాలు మన చర్మంలోకి ఇంకి ఈ వైరస్ వచ్చే అవకాశం ఉంది. ఇది మానవులలో మెదడు వాపుతో సహా నరాల సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.మానవులలో B వైరస్ ఇన్ఫెక్షన్లు చాలా అరుదుగా కనిపిస్తూ ఉంటాయి. కొన్నిసార్లు ఇవి ప్రాణాంతకంగా మారుతాయి. మరికొన్నిసార్లు జ్వరం, తలనొప్పి వంటివి వచ్చి తగ్గిపోతాయి. అమెరికాలో మొత్తం 50 కేసులు నమోదైతే 21 మంది ఈ వైరస్ ఇన్ఫెక్షన్ కారణంగా మరణించారు.

మనుషుల్లో ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ సంక్రమించడం చాలా అరుదు. కాబట్టి ఈ వైరస్ ఇన్ఫెక్షన్ బారిన పడిన మనుషుల సంఖ్య తక్కువగా ఉంది.

B వైరస్ లక్షణాలు

బి వైరస్ సోకితే కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తాయి. ఒక నెలలోపే ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారుతుంది. జ్వరం రావడం, తలనొప్పి, తిమ్మిరి, దురద, నరాల సమస్యలు, వికారం, వాంతులు, కడుపునొప్పి వంటివి కనిపిస్తాయి. మీకు కోతి కరిచినా లేక కోతి గోళ్ళతో గీకినా జాగ్రత్తగా ఉండండి. కోతులకు దూరంగా ఉంటేనే అన్ని విధాలా మంచిది.

# ఈ విషయాలు ఎవరూ మార్చలేరు.. ఎప్పుడో నిర్ణయం అవుతాయి



జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలు ముందుగానే డిసైడ్ అయి ఉంటాయని చాణక్య నీతి చెబుతుంది. వాటిని ఎవరూ మార్చలేరు.ఆచార్య చాణక్యుడు ప్రపంచంలోనే గొప్ప పండితుడు. మానవ జీవితానికి సంబంధించిన దాదాపు ప్రతి అంశం చాణక్యనీతి వివరిస్తుంది. తన జ్ఞానాన్ని, అనుభవాన్ని ఉపయోగించి చాణక్య నీతి చెప్పాడు. ఇందులో వర్తమానం, గతం, భవిష్యత్తు వరకు మూడు కాలాల గురించి కూడా మాట్లాడాడు. ఆచార్య చాణక్యుడు తన నీతి శాస్త్రంలో మానవ జీవితాన్ని సంతోషపెట్టడానికి అనేక మార్గాలను పేర్కొన్నాడు.చాణక్యుడు చెప్పిన ఐదు విషయాల గురించి మీరు తెలుసుకోవాలి. ఇవి ప్రతి వ్యక్తి విధిలో రాసి ఉంటాయి. ఈ 5 విషయాలు మీరు పుట్టకముందే మీ తల్లి కడుపులో నిర్ణయమవుతాయి. మీరు కోరుకున్నప్పటికీ మీరు ఈ విషయాలను మార్చలేరు.

**వయసు నిర్ణయం అవుతుంది**

చాణక్యుడు ప్రకారం, ఒక వ్యక్తి వయస్సు వారి తల్లి గర్భంలో నిర్ణయించబడుతుంది. ప్రతి వ్యక్తి భూమిపై ఎన్ని సంవత్సరాలు జీవించాలో అతని పూర్వ జన్మ కర్మ ద్వారా నిర్ణయం అవుతుంది. ఒక వ్యక్తి తన జీవితకాలంలో అతను కోరుకున్నప్పటికీ మార్చలేడు. ఏం చేసినా ఇది అస్సలు మారదు.జ్ఞానం గురించి ఆచార్య చాణక్యుడి ప్రకారం తన నీతి శాస్త్రంలో మానవ జీవితంలో బిడ్డ ఎంత జ్ఞానాన్ని పొందుతాడో తల్లి గర్భంలో నిర్ణయించబడుతుంది. అయితే దీనికోసం ప్రయత్నాలు చేయాలి. కేవలం కూర్చుని ఉంటే జ్ఞానం రాదు.

**గత జన్మలో చేసిన పనులు**

ఆచార్య చాణక్యుడు చెప్పేదేమిటంటే ఒక వ్యక్తి తన గత జన్మలో చెడు పనులు చేసినా, ఎవరికైనా హాని కలిగించినా, ఈ జన్మలో అతనికి కచ్చితంగా దాని ఫలితం చూస్తాడు. ఒక వ్యక్తి తన చెడు పనుల ఫలితాన్ని ఈ జన్మలో పొందుతాడు. మనిషి జీవితంలో ఎన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందో మాతృగర్భంలోనే నిర్ణయిస్తారని చాణక్యుడు చెప్పాడు.

**డబ్బు సంపాదన**

ఆచార్య చాణక్యుడు తన నీతి శాస్త్రంలో ఒక వ్యక్తి తన జీవితంలో ఎంత డబ్బు సంపాదించాలో తల్లి గర్భంలో నిర్ణయించబడుతుంది. జీవితంలో ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని విధి రాసి ఉంటే కోరుకున్నా మార్చుకోలేం. ఏదో ఒకవిధంగా మీరు జీవితంలో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటారు.

**ఇలా చేయండి**

జీవితంలో డబ్బును పొదుపు చేయాలని ఆచార్య చాణక్యుడు చెప్పాడు. ధనం తెలివిగా ఖర్చు చేయాలి. డబ్బు బాగా ప్లాన్ చేసుకోవాలి. ఏమి, ఎప్పుడు, ఎంత డబ్బు ఖర్చు చేయాలో తెలుసుకోండి. ఇలా చేయడం వల్ల మనిషి ఎప్పుడూ సంతోషంగా ఉంటాడు. ఎప్పటికీ డబ్బు సంబంధిత సమస్యలను ఎదుర్కోరు. అలాగే జీవితంలో ఇతరులకు అందించాలని ఆచార్య చాణక్యుడు చెప్పారు.ఆచార్య చాణక్యుడు చాణక్య నీతిలో ఒక వ్యక్తి తన పనిని నిజాయితీగా చేయాలని చెప్పాడు. లక్ష్యం సరైన దిశలో ఉండాలి. తప్పుదారి పట్టకూడదు. ఒక వ్యక్తి తన బాధ్యతలను సకాలంలో నెరవేర్చాలి. ఇలా చేయడం వల్ల జీవితం ఆనందంగా ఉంటుంది. ఆచార్య చాణక్యుడు తన కర్తవ్యాన్ని నిర్వర్తించే వ్యక్తికి దేవుడు కూడా మద్దతునిస్తాడని చెప్పాడు. ధర్మం కింద పనిచేసేవాడు సంతోషంగా ఉంటాడు. ప్రతికూల పరిస్థితుల్లోనూ పోరాడే సామర్థ్యాన్ని కూడా వారిలో పెంపొందిస్తుంది. ఆనందం, సమృద్ధి జీవితంలో నివసిస్తుంది. ప్రతి వ్యక్తి మోక్షాన్ని పొందాలని కోరుకుంటున్నాడని చాణక్య నీతిలో ఉంది. కానీ ప్రతి వ్యక్తి తన కర్మల ఆధారంగానే మోక్షాన్ని పొందుతాడు. మనిషి జీవితంలో ఎప్పుడూ మంచి పనులు చేయాలి.

# 'ఓటుకు నోటు' కేసు విచారణ వాయిదా



'ఓటుకు నోటు' వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. సుప్రీంకోర్టు వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం తెలిపింది. జులై 24న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది.

# కేరళలో బర్డ్ ఫ్లూ కలకలం



కేరళలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. అలప్పుజ జిల్లాలో రెండు చోట్ల బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందినట్లు అధికారులు గుర్తించారు. ఎడత్వ గ్రామ పంచాయతీలోని 1వ వార్డులో, చెరుతన గ్రామ పంచాయతీలోని 3వ వార్డులోని మరో ప్రాంతంలో పెంచుతున్న బాతులకు బర్డ్ ఫ్లూ ఉన్నట్లు నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు. దీని నివారణ చర్యలపై ప్రభుత్వంతో చర్చిస్తున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ శ్రేణులు చేరిక



మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రేసుగుర్రం విలన్ తన భర్తగా పేర్కొన్న మహిళపై ఎఫ్ఐఆర్



ప్రముఖ నటుడు, బీజేపీ గోరఖ్‌పూర్ ఎంపీ రవికిషన్ శుక్లాను తన కుమార్తెకు తండ్రిగా ఆరోపించిన మహిళ అపర్ణ ఠాకూర్‌తో సహా ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. రవికిషన్ భార్య ప్రీతి శుక్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు హజ్రత్‌గంజ్ పోలీసులు తెలిపారు. అండర్ వరల్డ్‌తో తనకు సంబంధాలున్నాయని అపర్ణ ఠాకూర్ తనను బెదిరించిందని, రూ. 20 కోట్లు ఇవ్వకుంటే అత్యాచారం కేసు పెట్టి రవికిషన్‌ను బజారుకు ఈడుస్తానని హెచ్చరించినట్టు ఎంపీ భార్య ఫిర్యాదులో ఆరోపించారు.

# నేడు భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వర్ధంతి

జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 14 మార్చి, 1879 జన్మించారు. ఆధునిక భౌతికశాస్త్రానికి మూలమైన జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీని ఆయనే ప్రతిపాదించారు. మాస్ ఎనర్జీ ఈక్విలెన్స్ ఫార్ములా $E = mc^2$ను కనిపెట్టింది కూడా ఆయనే. అపర మేథావిగా పేరొందిన ఐన్‌స్టీన్ 76 ఏళ్ల వయస్సులో మెదడులో అంతర్గత రక్తస్రావం జరగడంతో ఆసుపత్రిలో చేరారు. 1955, ఏప్రిల్ 18న న్యూజెర్జీలోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు.

# ఈపీఎఫ్ ఖాతాదారులకు శుభవార్తబీ విత్ డ్రాయల్ నిబంధనల్లో కీలక మార్పు




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రస్తుతం ఉన్న 68జే క్లెయిమ్ ల అర్హత పరిమితిని రూ. 50,000 నుంచి రూ.లక్షకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సర్క్యులర్ జారీ చేసింది. విత్ డ్రాయల్ అర్హత పరిమితిని రూ. 50,000 నుంచి రూ.లక్షకు పెంచడానికి సంబంధించి ఈ ఏప్రిల్ 10వ తేదీన అప్లికేషన్ సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసింది. ఈ నిబంధన మార్పుకు సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఆమోదం లభించిందని తెలిపింది.వైద్య చికిత్స కోసం రూ. 1 లక్ష ఈపీఎఫ్పా క్షిక ఉపసంహరణను ఫారం 31 ద్వారా అనేక ప్రయోజనాల కోసం అనుమతిస్తారు. వివాహ ఖర్చులు, రుణాలు చెల్లించడం, ఫ్లాట్ కొనుగోలు, ఇంటి నిర్మాణం.. మొదలైన అవసరాలకు, నిబంధనలకు లోబడి, ఈపీఎఫ్ నుంచి నగదును పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చు. తాజాగా, 68 జే కింద ఉపసంహరణ పరిమితిని పెంచారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుండి చందాదారుడు లేదా అతడి కుటుంబ సభ్యుల అనారోగ్య చికిత్స కోసం అడ్వాన్సులను క్లెయిమ్ చేయవచ్చు. ఇందుకు ఇప్పటివరకు రూ. 50వేల పరిమితి ఉండేది. తాజాగా, ఈ పరిమితిని రూ. 1 లక్షకు పెంచారు. లక్ష రూపాయల పరిమితికి లోబడి, చందాదారులు 6 నెలల మూల వేతనం, డీఏ (లేదా వడ్డీతో ఉద్యోగి వాటా) లో ఏది తక్కువైతే దానిని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఫారం 31తో పాటు ఉద్యోగి, డాక్టర్ సంతకం చేసిన సర్టిఫికేట్ సీ ని కూడా సమర్పించాల్సి ఉంటుంది.

ఫారం 31 అంటే ఏమిటి? ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి, వివిధ అవసరాల కోసం నగదును ఉపసంహరించుకోవడానికి ఈపీఎఫ్ ఫారం 31ను సమర్పించాల్సి ఉంటుంది. ఫారం 31 ద్వారా ఇల్లు/ఫ్లాట్ కొనుగోలు, పేరా 68బీ కింద స్థలం కొనుగోలుతో సహా ఇంటి నిర్మాణం, పేరా 68బీబీ కింద ప్రత్యేక కేసుల్లో రుణం తిరిగి చెల్లించడం, పేరా 68 హెచ్ కింద ప్రత్యేక కేసుల్లో అడ్వాన్స్ లు మంజూరు చేయడం, పేరా 68కె కింద పిల్లల వివాహాలు లేదా పోస్ట్ మెట్రిక్యులేషన్ విద్య కోసం, పేరా 68 ఎన్ కింద శారీరక వికలాంగులకు అడ్వాన్స్ మంజూరు.. వంటి ఉపసంహరణలకు దరఖాస్తు చేసుకోవచ్చు. పేరా 68ఎన్ఎన్ కింద పదవీ విరమణకు ఏడాది ముందు పాక్షిక నగదు ఉపసంహరణకు దరఖాస్తు చేసుకోవచ్చు.

పేరా 68 జె కింద వైద్య చికిత్సల కోసం.తాజాగా, 68 జే కింద చందాదారులు లేదా వారి కుటుంబ సభ్యుల అనారోగ్య చికిత్స కోసం ఈపీఎఫ్ ఖాతా నుంచి, నిబంధనలకు లోబడి, రూ. 1 లక్ష వరకు నగదును ఉపసంహరించుకోవచ్చు. ఒక ఉద్యోగం నుంచి మరో ఉద్యోగానికి మారినప్పుడు ఈపీఎఫ్ అకౌంట్ బ్యాలెన్స్ కూడా ఆటోమేటిక్ గా ట్రాన్ ఫర్ చేసే సదుపాయాన్ని ఈపీఎఫ్ఓ ఇటీవల ప్రారంభించింది.

# సినీ నటుడు రఘుబాబు కారు ఢీకొని బీఆర్ఎస్ నాయకుడు మృతి



సినీనటుడు రఘుబాబు కారు ఢీకొని బీఆర్ఎస్ మండల స్థాయి నాయకుడు మృతి చెందాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై జరిగిన ప్రమాదంలో నల్గొండ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మృతి చెందారు.

నల్గొండ టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నివసించే బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సందినేని జనార్దన్‌రావుకు సమీపంలోని లెప్రసీ కాలనీ ప్రాంతంలో వ్యవసాయ క్షేత్రం ఉంది. పొలం వద్దకు వెళ్లేందుకు బుధవారం సాయంత్రం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు.

పానగల్ బైపాస్ మీదుగా వెళుతూ వ్యవసాయ క్షేత్రం వద్ద ప్రాంతంలో రోడ్డుపై యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి గుంటూరుకు వెళుతున్న రఘుబాబు కారు ఢీకొట్టింది. ఆ సమయంలో కారును నటుడు స్వయంగా నడుపుతున్నారు. వెనక నుంచి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో డివైడర్‌పై పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు.

యూటర్న్ వద్ద మలుపు తీసుకునేందుకు వేగంగా రావడంతో హైదరాబాద్ నుంచి వస్తున్న కారును అదుపు చేయలేకపోయినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డివైడర్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకుడు సడన్‌గా రావడంతోనే ప్రమాదం జరిగినట్టు గుర్తించారు.

కారు డీకొట్టడంతో జనార్దన్‌రావు డివైడర్ మీద ఎగిరి పడి ప్రాణాలు కోల్పోయారు.

ఆయన తల, ఛాతి భాగంలో బలమైన గాయాలయ్యాయి.

జనార్ధనరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

జనార్దన్‌రావు భార్య నాగమణి ఫిర్యాదుతో రఘుబాబును అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన తర్వాత వ్యక్తిగత పూచీకత్తుపై షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఉన్న జనార్దన్ రావు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అద్దంకి బైపాస్ రోడ్డులో వెంచర్ ఏర్పాటు చేసి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారని స్థానికులు తెలిపారు. బుధవారం సాయంత్రం బైక్‌పై వెంచర్‌కు వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగిందని వివరించారు.

నల్లగొండ శివారులోని లెప్రసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ వైపు వెళుతున్న రఘుబాబు బిఎండబ్ల్యూ కారు, జనార్ధన్ నడుపుతున్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఘటనలో జనార్దన్ గాల్లోకి ఎగిరి కారు బానెట్‌పై పడి..

ఎక్కన ఉన్న డివైడర్‌పై పడ్డాడు.

ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు.

రఘుబాబు వెనుకే మరో కారులో వచ్చిన ఆయన కుమారుడు ప్రమాదస్థలి వద్ద ఆగారు. జనార్దన్ రావు భార్య నాగమణి ఫిర్యాదు మేరకు రఘుబాబుపై 304/ఏ సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో మొదలైన నామినేషన్ల ప్రక్రియ - తొలిరోజు కీలక నేతల నామినేషన్లు




తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియకు కీలక ఘట్టం మొదలైంది. ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఏపీలో భారీ ర్యాలీగా
వివిధ పార్టీలకు చెందిన నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకోగా అక్కడ సందడి నెలకొంది. ఏపీలోని ఒంగోలు లోక్ సభ స్థానానికి టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నామినేషన్ వేశారు. తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డితో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకున్న ఆయన.. కలెక్టర్ దినేష్ కుమార్ కు మొదటి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నెల 25న ర్యాలీతో రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే, కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు, విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి బీజేపీ తరపున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు.

అటు, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పించారు. అలాగే, శ్రీశైలం వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి, నెల్లూరు జిల్లా కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా గన్నవరం టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు ఆర్వోకి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే, అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లో రాజంపేట వైసీపీ అభ్యర్థి వెంకట మిథున్ రెడ్డి తరపున ఆయన తల్లి మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి నామినేషన్ ను లోలుగు వెంకట రాజశేఖర్ దాఖలు చేశారు.

తెలంగాణలో..

అటు, తెలంగాణలో మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి బీజేపీ తరపున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ, నల్గొండ బీజేపీ లోక్ సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే, భువనగిరి ఎంపీ స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. నాగర్ కర్నూల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి నామినేషన్ వేశారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కూడా మొదటి సెట్ నామినేషన్ వేశారు. అలాగే, జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తరపున కాంగ్రెస్ నాయకులు మొదటి సెట్ నామినేషన్ వేశారు. ఈ నెల 24న సురేష్ షెట్కార్ నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. 175 అసెంబ్లీ స్థానాలు, 25 లోక్ సభ స్థానాలు, తెలంగాణ 17 ఎంపీ స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. తొలి రోజు ఆర్వో కేంద్రాల్లో పలువురు కీలక నేతలు రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్లు సమర్పించారు. ఈ నెల 25వ తేదీ వరకు స్వీకరించిన నామినేషన్లను అధికారులు పరిశీలిస్తారు. 26 వరకు వాటిని స్క్రూట్నీ చేస్తారు. ఇంతలో ఎవరైనా తమ నామినేషన్లు ఉపసంహరించుకోవాలంటే ఏప్రిల్ 29 వరకు గడువు విధించారు. ఆ లోపు నామినేషన్లు వెనక్కి తీసుకోవచ్చు. అనంతరం ఫైనల్‌గా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. అనంతరం మే 13న పోలింగ్ నిర్వహించి.. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.

## 'మోడీ దుర్మార్గుడు.. అందుకే కవితను అరెస్టు చేయించాడు!'



బీఆర్ఎస్ పార్టీ కీలకనాయకురాలు.. ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తీహార్ జైల్లో ఉన్నారు. మరోవైపు సీబీఐ సైతం.. ఆమెపై పంజా విసిరింది. ఈ కేసులు ఎప్పటికి తేలుతాయో కూడా చెప్పడం కష్టమే. అయితే.. సంచలనం రేపిన ఈ కేసుపై కవిత తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించలేదు. కవితను అరెస్టు చేసి, జైలుకు తరలించి దాదాపు నెల రోజులకు పైగానే అయిపోయినా.. కేసీఆర్ ఎక్కడా ఒక్క మాట కూడా అనలేదు. అయితే.. తాజాగా ఆయన బీఆర్ ఎస్ కార్యవర్గ సమావేశంలో మాత్రం సంచలన వ్యాఖ్యలు చేశారు.కవిత అరెస్టుపై తొలిసారి స్పందించిన కేసీఆర్.. ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. మోడీని దుర్మార్గుడిగా అభివర్ణించారు. ఆయన ఉద్దేశ పూర్వకంగానే కవితను అరెస్టు చేయించారని దుయ్యబట్టారు.అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.మరోవైపు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో 12-15 స్థానాల్లో విజయం దక్కించుకునేందుకు కార్యవర్గం శ్రమించాలని కేసీఆర్ సూచించారు. అందరూ గెలిచే వాళ్లనే రంగంలో దింపామన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ అందరూ కలిసి పనిచేస్తే.. గెలుపు పెద్ద కష్టం కాదని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనపై రైతులు, సామాన్య ప్రజలు ఆగ్రహంతోఉన్నారని.. వారిని మనకు అనుకూలంగా మార్చుకుంటే గెలుపు ఈజీ అవుతుందని తేల్చి చెప్పారు.

## ఎన్నికలు పద్ధతిగా జరగాల్సిందే, ఎవరిలోనూ ఆ ఆందోళన ఉండకూడదు - ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు



ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల్ని చాలా పారదర్శకంగా నిర్వహించాల్సిన అసరముందని ఎన్నికల సంఘానికి తేల్చి చెప్పింది. వీవీప్యాట్, ఈవీఎమ్ కేసు విచారణలో భాగంగా ఇలా స్పందించింది. వీవీప్యాట్ స్లిప్స్‌ని ఈవీఎమ్‌తో ఎలా వెరిఫై చేస్తారో వివరంగా చెప్పాలని ఈసీని ఆదేశించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. వీవీప్యాట్‌తో వేసిన ఓట్లను మెషీన్‌తో పూర్తి స్థాయిలో క్రాస్ వెరిఫికేషన్ చేయాల్సిన అవసరముందని తేల్చి చెప్పింది. ఓటింగ్ ప్రక్రియ సరిగ్గా జరిగిందో లేదో తెలుసుకోడానికి ఉపయోగపడే ఈ ఓట్ వెరిఫికేషన్ సిస్టమ్‌పై దృష్టి పెట్టాలని వెల్లడించింది. అయితే...ప్రస్తుతానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ర్యాండమ్‌గా 5 ఈవీఎమ్‌లను ఎంపిక చేసుకుని చేపడుతున్నారు. పిటిషనర్‌ల తరపున వాదించిన అడ్వకేట్ నిజాం పాషా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటింగ్ పూర్తైన తరవాత వీవీ ప్యాట్ స్లిప్‌ని ఓటర్ తనతో పాటు తీసుకెళ్లేలా వెసులుబాటు కల్పించాలని వాదించారు. అంతే కాదు. ఇలా 5 ఈవీఎమ్‌లకే పరిమితం కాకుండా 100% వెరిఫికేషన్ చేయాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ తరపున సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ తన వాదనలు వినిపించారు. కేరళలోని కసర్‌గడ్‌లో జరిగిన మాక్ పోలింగ్‌ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నాలుగు ఈవీఎమ్‌లను వీవీప్యాట్‌లతో పోల్చి చూస్తే బీజేపీకి అదనపు ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఈ వాదనలు విన్న సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలిచ్చింది. ఈ మొత్తం ప్రక్రియ సమర్థంగా జరిగేలా చూసుకోవాలని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం లేదన్న అనుమానాలు ఎవరికీ కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది. అంతే కాదు. ఎన్నికలను పారదర్శకంగా ఎలా నిర్వహిస్తారో పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించింది. ఈసీ వెంటనే స్పందించి వివరణ ఇచ్చింది. ఇదే సమయంలో కోర్టు ఈసీని మరో ప్రశ్న వేసింది. వీవీప్యాట్ ప్రింటర్‌లో ఏదైనా సాఫ్ట్‌వేర్ ఉంటుందా అని అడిగింది. దీనికీ సమాధానమిచ్చింది ఎన్నికల సంఘం. అందులో ఎన్నికల గుర్తుల్ని స్టోర్ చేసుకునే విధంగా 4%వీదీ% ఫ్లాష్ మెమరీ ఉంటుందని వెల్లడించింది.

**(వివి పి ఎ టి)** ద్వారా ఓ ఓటర్ తన ఓటు సరైన అభ్యర్థికే నమోదైందా లేదా అన్నది వెరిఫై చేసుకోవచ్చు. ఓటు వేసినప్పుడు ఓ పేపర్ స్లిప్ ప్రింట్ అవుతుంది. దాన్ని ఓ సీల్డ్ కవర్‌లో ఉంచుతారు. ఎప్పుడైనా లెక్కింపు విషయంలో వివాదం తలెత్తితే వాటిని తెరిచి ఈవీఎమ్‌తో వెరిఫై చేస్తారు. అయితే...ఇప్పుడు కేవలం ఎంపిక చేసుకున్న ఈవీఎమ్‌లలోనే ఈ వెరిఫికేషన్ చేస్తున్నారు. చాలా రోజులుగా దీనిపైనే వివాదం కొనసాగుతోంది. ఈవీఎమ్ ప్రక్రియలో ఓటింగ్‌పై ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి ప్రతిపక్షాలు. అందుకే ప్రతి ఓటునీ క్రాస్ వెరిఫై చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

## బీజేపీలో కాపు అభ్యర్థులకు చోటేది! నేతల నిరసన, పురంధేశ్వరిపై ఆగ్రహం



ఏపీ బీజేపీ బీజేపీ లో టిక్కెట్ల కేటాయింపు రగడ ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరికి కాపు , బలిజ నేతలు ఘాటు లేఖ రాశారు.ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి వైఖరిని తప్పు పడుతూ పార్టీలోని కొందరు కాపు బలిజ నాయకులు జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. పొత్తులో బీజేపీకి కేటాయించిన సీట్లతో పాటు అభ్యర్థుల ఎంపికలో కాపు సామాజిక వర్గా నికి కనీస ప్రాధాన్యత దక్కలేదని, ఇందుకు రాష్ట్ర అధినాయకత్వ నిర్ణయాలే కారణమని ఆరోపిస్తున్నారు.రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ , పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి తీరును తప్పు పడుతూ జాతీయ నాయకత్వానికి లేఖ రాశా రు. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేశారు.ఏపీలో అభ్యర్థులు ఎంపికలో "కాపు సామాజిక వర్గానికి" కనీస ప్రాధాన్యత లేదని ఆరోపిస్తున్నారు. గతంలో బీజేపీ నాయకత్వం రాష్ట్రములో "కాపు సామాజిక" వర్గానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారని, కాపుల్ని ఓట్లకు మాత్రమే పరిమితం చేయకుండా ఒక రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా తీర్చిదిద్ది, కాపులను బీజేపీ ద్వారా అభివృద్ధి పథంలో నిలపాలని కొన్ని నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేస్తున్నారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు పర్యాయాలు కాపు సామాజిక వర్గానికి చెందిన కన్నా లక్ష్మీ నారాయణ , సోము వీర్రాజులను రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియమించారని పురందేశ్వరి వచ్చిన తర్వాత పరిస్థితులు మారిపోయాయని ఆరోపిస్తున్నారు.పొత్తులో బాగంగా ఏపీలో బీజేపీకి 6 ఎంపీ ,10 ఎమ్మెల్యే సీట్లను కేటాయించారని, ఏపీలో "కాపు సామాజిక" వర్గ నేతలకు 2024 సార్వత్రిక ఎన్నికలలో ఒక్క %మీూా ఎ వీూ% సీటు కూడా ఇవ్వకపోవడం విచారకరమని, ఇది ఎవరి తప్పని ప్రశ్నించారు. ఇప్పటికే సోము వీర్రాజు టిక్కెట్ దక్కకపోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.ఏపీలో కాపు, బలిజలు, ఉపకులాల జనాభా 23 శాతం ఉన్నారని శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 16 శాతం కాపు, బలిజ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లున్నా, శ్రీ కాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ సునాయాసంగా గెలిచే సీటు అయినా దానిని వదులుకున్నారని ఆరోపించారు.ఢిల్లీ బీజేపీ పెద్దలు కాపుబలిజ సామాజిక వర్గాన్ని గుర్తించి శ్రీకాళహస్తి నియోజకవర్గానికి పొత్తుల్లో భాగంగా బీజేపీకి ఎమ్మెల్యే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీలో కాపులకు జరుగుతున్న అన్యాయం పై ఇప్పటికైనా అధిష్టానం పెద్దలు దృష్టి సారించి రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని కోలా ఆనంద్ డిమాండ్ చేశారు.ఏపీలో నేటి నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. మరోవైపు బీజేపీ పోటీ చేసే నియోజక వర్గాల్లో ప్రచారం ప్రారంభించింది. అసంతృప్తులు మాత్రం ఇంకా చల్లారలేదు. పురందేశ్వరి, చంద్రబాబు వ్యవహార శైలితో బీజేపీ నష్టపోతుందని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో సభ్యులైన 9 మంది నాయకులు గతంలో బహిరంగ లేఖ రాశారు. తాజాగా మరో ఆశావహుడు లేఖ రాయడంతో పార్టీలోకలకలం రేగింది.

## ఓటింగ్ ఇంక్ ఎందుకు చెరిగిపోదు? అందులో ఏం కలుపుతారు - ఇప్పటికీ అదో రహస్యమే



మనం ఓటు వేసినప్పుడు వేలిపై ఇంక్ పూస్తారు పోలింగ్ బూత్ అధికారులు. ఓటు వేసినట్టు అదో గుర్తు. ఒకే వ్యక్తి మళ్లీ వచ్చి ఓటు వేయకుండా ఇలా ఇంక్ వేస్తారు. ఎన్నికల ప్రక్రియలో ఇదే కీలకం. ఓటర్లు ఓటు వేసిన తరవాత ఈ ఇంక్‌నే చూపిస్తూ సెల్ఫీలు తీసుకుని పోస్ట్ చేస్తున్నారు. అయితే..ఈ ఇంక్‌కి పెద్ద చరిత్రే ఉంది. బ్లూ కలర్‌లో ఉండే ఈ ఇంక్‌ని సిల్వర్ నైట్రేట్‌తో పాటు కొన్ని రంగులు, సాల్వెంట్స్ కలిపి తయారు చేస్తారు. ఇది గోరుపైన కానీ, చర్మంపైన కానీ వేసి ఓ 40 సెకన్ల పాటు వదిలేస్తే చాలా రోజుల పాటు చెరిగిపోకుండా ముద్ర పడిపోతుంది. దీన్ని తయారు చేయడానికి ఓ ఫార్ములా ఉంటుంది. ప్రస్తుతానికి ఢిల్లీలోని సైంటిస్ట్‌ల అధీనంలో ఉంది ఈ ఫార్ములా. ఇప్పటి వరకూ ఎవరూ దీనిపై పేటెంట్ తీసుకోలేదు. అంతే కాదు. అసలు ఈ ఫార్ములా ఏంటన్నది ఇప్పటికీ ఓ రహస్యమే. 1962 నుంచి ఈ ఇంక్ వాడకం ఉన్నా ఇప్పటికీ అది సీక్రెట్‌గానే ఉండిపోయింది. 1962లో పార్లమెంటరీ ఎన్నికలు జరిగిన సమయంలో ఈ ఇంక్‌ని వినియోగించారు. డబుల్ ఓటింగ్‌ని అడ్డుకునేందుకు ఈ ఆలోచన చేశారు అప్పటి ఎన్నికల అధికారులు.

భారత్‌కి స్వతంత్ర్యం వచ్చిన సమయంలోనే ఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ లేబరేటరీలో ఈ ఇంక్‌ని తొలిసారి తయారు చేశారు. అయితే...ఈ తయారీకి సంబంధించిన వివరాలేవీ పూర్తిగా లేవు. ప్రస్తుతానికి ఉన్న సమాచారం ప్రకారం...కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ కి చెందిన ఓ కెమిస్ట్ తయారు చేశాడు. ఆ తరవాత ఆయన పాకిస్థాన్‌కి వలస వెళ్లిపోయాడు. అప్పట్లో ఆయనతో పాటు పని చేసిన ఉద్యోగులంతా తరవాత ఈ ఇంక్ తయారీని కొనసాగించారు.

## తెలంగాణ సచివాలయంలో ఎలుకల బెడద..!



తెలంగాణ సచివాలయంలో ఎలుకలు సంచరిస్తున్నాయి.చైర్స్, టేబుళ్ళు,సోఫాలు కింద,బీరువాలు, ర్యాక్ లలో ఎలుకలు తిరుగుతున్నాయట...! దీంతో సెక్రటేరియట్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీరువాలో, ర్యాకుల్లో ఉన్న ఫైల్స్ ను అవి ఎక్కడ కొరికి వేస్తాయోనని అధికారులు టెన్షన్ పడుతున్నారు. కొత్తగా నిర్మించిన భవనంలోకి ఎలుకలు ఎలా వస్తున్నాయో అర్థం గాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే వాటిని నివారించేందుకు పలు క్యాబిన్ లలో,గదుల్లో ఎలుకల బోన్ తో పాటు వాటిని చంపే మందును ఏర్పాటు చేశారు. బయటకు మాత్రం అద్దాల మేడలా ఆకట్టుకునే విధంగా ఉన్న.....లోపల మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇరుకైన గదులు,కొన్ని గదుల్లో వెంటిలేషన్ సమస్య,ఫైల్స్ ను భద్రపరిచేందుకు సరిపడా ర్యాక్స్ లెకోవడం వంటి సమస్యలు ఉన్నాయని సెక్రటేరియట్ సిబ్బంది అంటున్నారు.ఎటు చూసినా ఎలుకలే ఉన్నాయి....“ ఎటు చూసినా ఎలుకలే కనిపిస్తున్నాయి.ఫైళ్లను కోరుకుతాయని భయంగా ఉంది. కొత్తగా ర్యాక్స్ ఇవ్వడం లేదు. బీఆర్కే భవన్ నుంచి తెచ్చుకున్న బీరువాలోనే ఫైళ్ళను పెడుతున్నాం. అందులోకి కూడా ఎలుకలు దూరుతున్నాయి “ అని జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారి ఒకరు సెక్రటేరియట్ పరిస్థితులను వివరించారు.“ మా ఛాంబర్ లో ఉదయం నుంచి మేం తిరిగి ఇంటికి వెళ్ళేంత వరకు ఎలుకలు అటు ఇటు తిరుగుతూ....చాలా సార్లు మా కాళ్ళ మధ్య నుంచి కూడా పోతుంటాయి. అవి ఎక్కడ కరుస్తాయో అని భయంగా ఉ ంటుంది “ అని ఓ లేడీ సెక్షన్ ఆఫీసర్ తన ఆవేదన వ్యక్తం చేశారు. వీటి బెడతను తగ్గించేందుకు కొందరు ఉద్యోగులు తమ సొంత డబ్బుతో ఎలుకల బోన్లను తెచ్చుకొని తమ గదుల్లో,తమ ఛాంబర్ లో పెట్టుకున్నారటా! 'ప్రతి రోజూ అయిదారు ఎలుకలు బోనులో పడుతున్నాయి. ఈ సమస్య పైన ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా జి ఎ డి వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు “ అంటూ సెక్రటేరియట్ మూడో అంతస్తులో పని చేసే ఓ అటెండేర్ వివరించారు. అద్దాల మేడ లాంటి కొత్త భవనంలోకి ఈ ఎలుకలు ఎలా వస్తున్నాయో అసలు అర్థం కావడం లేదని సెక్రటేరియట్ హౌస్ కీపింగ్ సిబ్బంది చెబుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించాలి.....గత ఏడాది ఏప్రిల్ 30 తేదీన తెలంగాణ నూతన సచివాలయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ భవనం నుంచే ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే సెక్రటేరియట్ నిర్మాణం మాత్రం ఇప్పటికీ పూర్తి అవ్వలేదు. గ్లోబ్ కింద నిర్మించిన 10,11,12 అంతస్తులో పనులు ఇంకా నడుస్తూనే ఉన్నాయి. దీంతో పాటు సచివాలయం బయట నిర్మించిన క్యాంటీన్ లో కిచెన్ నిర్మాణ పనులు కూడా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఎలుకుల బెడద సమస్య పై పలు మార్లు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు వివరించినా.....నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు వాపోతున్నారు. ఇలా ఉంటే తమ విధులకు ఆటంకం కలుగుతుందని,తక్షణమే ఉ న్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సెక్రటేరియట్ లో పని చేసే ఉద్యోగులు,ఇతర సిబ్బంది వేసుకుంటున్నారు.

## అసభ్యంగా ప్రవర్తించాడని డిప్యూటీ తహసీల్దార్ చెంప ఛెళ్లుమనిపించిన మహిళ



తనతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ అధికారి చెంప ఛెళ్లుమనిపించింది ఓ మహిళ. ఫోన్ లో ఫోటోలు తీస్తుండగా గుర్తించిన మహిళ తగిన బుద్ధి చెప్పింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నారాయణఖేడ్ పట్టణంలోని ఓ ఇంట్లో డిప్యూటీ తహసీల్దార్ నివాసం ఉ ంటున్నారు. అయితే, పక్క పోర్షన్ లో ఉన్న ఓ మహిళ.. డిప్యూటీ తహసీల్దార్ తనతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపిస్తూ అతని చెంప పగలగొట్టింది. ఫోన్ లో వీడియోలు, ఫోటోలు తీసి వేధింపులకు గురి చేస్తున్నట్లు వాపోయింది. అనంతరం తన భర్తకు సమాచారం ఇచ్చింది. బాధితురాలి భర్త డిప్యూటీ తహసీల్దార్ పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనికి సంబంధించిన సీసీ ఫుటేజీని అందజేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ ప్రభుత్వాన్ని బీజేపీ వదిలిపెడుతుందా? 20 మంది ఎమ్మెల్యేలతో వస్తానంటే వద్దని చెప్పా..! కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ . ఇప్పటికే అన్నిస్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఆయన ప్రచారంపై కూడా దృష్టిపెట్టారు. అయితే ఇవాళ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పార్టీ అభ్యర్థులకు బీఫామ్ లు అందజేశారు కేసీఆర్. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాధించటం కష్టమే అనిపిస్తోందని కేసీఆర్ అభిప్రాయపడ్డారని తెలిసింది. "నాడు బీఆర్ఎస్ పార్టీకి వంద మందికిపైగా ఎమ్మెల్యేలు ఉండగానే సర్కార్ ను పడగొట్టేందుకు బీజేపీ యత్నించింది. అలాంటిది మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా 64 మంది ఎమ్మెల్యేలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉండనిస్తారా..?" అని నేతలతో అన్నట్లు సమాచారం. ఇక ఇదే సమావేశంలో పార్టీ మారుతున్న వారి విషయంలో కూడా సంచలన విషయాలను బయటపెట్టారు కేసీఆర్. కాంగ్రెస్ లోకి వెళ్లినవారు బాధపడుతున్నారని అక్కడ పరిస్థితి ఏం బాగాలేదని చెప్పారని నేతలతో కేసీఆర్ అన్నట్లు తెలిసింది. అంతేకాకుండా కాంగ్రెస్ లోని ఓ సీనియర్ నాయకుడు తనని సంప్రదించారని కేసీఆర్ చెప్పటం ఇప్పుడు అతిపెద్ద సంచలనంగా మారింది. బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తే ఇక్కడ అంతా బీజేపీ కథ నడుస్తుందని సదరు సీనియర్ నేత చెప్పినట్లు కేసీఆర్ నేతలతో అన్నారట..! "ఇరవై మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని నన్ను సంప్రదించాడు, కానీ ఇప్పుడే వద్దని చెప్పాను" అని కేసీఆర్ అన్నట్లు తెలిసింది. ఇక ఎన్నికలపై మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలకు పైగా బీఆర్ఎస్ గెలవబోతుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.గట్టిగా పోరాడితే మరో మూడు స్థానాలను కూడా కైవసం చేసుకోవచని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని కూడా కేసీఆర్ అభిప్రాయపడ్డారు. రాబోయే రోజులు మనవేనంటూ నేతలను ఉద్దేశించి మాట్లాడారు.ఉద్యమ కాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారని కూడా వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కవిత అరెస్ట్ తో పాటు ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని కూడా కేసీఆర్ నేతల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది.కేసీఆర్ బస్సుయాత్ర ఇప్పటికే పలు సభలను నిర్వహించింది బీఆర్ఎస్. పార్టీలో జోష్ నింపే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు కేసీఆర్ బస్సు యాత్ర కు సిద్ధమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ పర్యటించేలా ప్లాన్ చేస్తున్నారు. ఆ దిశగా బీఆర్ఎస్ నాయకత్వం కార్యాచరణను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ బస్సు యాత్రలో భాగంగా ఎండి పంట పొలాలను పరిశీలించటంతో పాటు రోడ్ షోలలో కూడా పాల్గొనున్నారు. ఉదయం 11 వరకు పొలం బాట చేపట్టాలని యోచిస్తున్నారు. సాయంత్రం నుంచి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు మూడు చోట్ల రోడ్డు షోలు తలపెట్టాలని చూస్తున్నారు. మరోవైపు సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలను నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

## కరీంనగర్ లో అనధికార కాంగ్రెస్ అభ్యర్థి..! డైలామాలో పార్టీ శ్రేణులు



పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమైనా కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది పార్టీ అధిష్టానం ఇంకా తేల్చలేదు. కానీ, కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాత్రం అనధికార అభ్యర్థిని పార్టీ శ్రేణులకు పరిచయం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కొందరు నాయకులు ఏకంగా వెలిచాల రాజేందర్ రావే అభ్యర్థి అని చెబుతు ప్రచారం సాగిస్తున్నారు. అధిష్టానం అభ్యర్థిని ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినప్పటికి రాజేందర్ రావును గెలిపించాలని పార్టీ నాయకులు మాట్లాడడం అభ్యర్థి విషయంలో క్లారిటీ లేక పార్టీ శ్రేణుల్లో కన్ఫ్యూజన్ నెలకొంది.అభ్యర్థిని వెంటనే ప్రకటించాలి కరీంనగర్ లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు 14 మంది పోటీ పడగా చివరకు మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్ రావు పేర్లను డిల్లీకి పంపించారు. అభ్యర్థి విషయంలో కరీంనగర్ నాయకులతోపాటు రాష్ట్ర స్థాయి నేతల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో అభ్యర్థి ఎంపిక విషయంలో అధిష్టానం తర్జనభర్జన పడుతు అధికారికంగా అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేస్తుంది. అభ్యర్థి ఎంపికపై జరుగుతున్న జాప్యంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొనడంతో అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలిపే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిమగ్నమయ్యారు. కరీంనగర్ లో మార్నింగ్ వాక్ తో ప్రచారానికి శ్రీకారం చుట్టారు మంత్రి పొన్నం ప్రభాకర్. గురువారం నుంచి నాలుగు రోజులపాటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం మానకొండూర్, హుజురాబాద్ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించి అనధికార అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును పరిచయం చేశారు. అందరి మాదిరిగానే తాను సైతం కాంగ్రెస్ అభ్యర్థిని అధిష్టానం త్వరగా ప్రకటించాలని కోరుతున్నానని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు... ఎంపీ బండి సంజయ్ తల్లి గురించి చేసిన కామెంట్సే తమ ప్రధాన ఎజెండాగా ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు పొన్నం ప్రభాకర్. 4 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ గెలుపుకు దోహదపడుతాయని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ మతి మస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఐదేళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఎలాక్టోరల్ బాండ్ల విషయంలో మోడీ అవినీతిని ప్రోత్సహించే విధంగా మాట్లాడారని, బాండ్ల రూపంలో లంచం ఇస్తేనే శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ లో విచారణ సాగుతుందని తెలిపిన పొన్నం, కేటిఆర్ పోన్ ట్యాపింగ్ విషయంపై రోజుకో విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడంలేదన్నారు. వేము రాముడుని ఆరాధిస్తాము..రాజకీయాలు చేయమని స్పష్టం చేశారు. బిజెపికి చిత్తశుద్ది ఉంటే మోడీ ఫోటోతో ఓట్లు అడగండి.. రాముని ఫోటోతో కాదన్నారు. ఐదేళ్లలో బీజేపీ, అంతకు ముందు బీఆర్ఎస్ ఎంపీలు కరీంనగర్ కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో మెజారిటీ సీట్లోలో కాంగ్రెస్ దే గెలుపని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆ ఇద్దరు అర్హులే- రాజేందర్ రావు మానకొండూర్, హుజురాబాద్ లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశాలకు వెలిచాల రాజేందర్ రావు హజరు కాగ పార్టీ నాయకులు తమ ప్రసంగాల్లో అభ్యర్థి రాజేందర్ రావు అంటు ఆయనను బారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదికారికంగా అధిష్టానం ప్రకటించకపోవడంతో అభ్యర్థి ఎవరైనా చేతిగుర్తుకు ఓటు వేయించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా భావిస్తున్న రాజేందర్ రావు మాట్లాడుతు రెండు రోజుల్లో కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ అభ్యర్థిపై నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## పాపం.. సునీత!!



2019 ఎన్నికలకు ముందు దారుణ హత్యకు వైఎస్ వివేకానందరెడ్డి.. కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీతను చూ స్తే.. ఎవరికైనా
అనిపించకమానదు. ప్రస్తుత ఎన్నికల్లో ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకపోయినా.. ఒక పార్టీకి ఆమె సభ్యురాలు కాకపోయినా.. కడపలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కోసం.. సునీత చాలా ప్రయాస పడుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారం చేస్తానని చెప్పినట్టే ఆమె రంగంలోకి దిగారు.నిన్న మొన్నటి వరకు వాహనంపైనే ప్రచారం చేసిన సునీత.. నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత.. రోడ్డు బాట పట్టారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. వీధివీధికీ తిరుగుతున్నారు. వీధి వ్యాపారులను కలుస్తు న్నారు. వారి అంగళ్ల ముందే మోకాళ్లపై కూర్చుని.. చేతిలో చేయి వేసి.. వివేకానందరెడ్డి దారుణ హత్యను వివరిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని.. అర్థిస్తున్నారు. అంతేకాదు.. హస్తం గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు. ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.నిజానికి ఇప్పటి వరకు కూడా.. వివేకానందరెడ్డి కుటుంబం నుంచి ఏ ఒక్కరూ రోడ్డెక్కింది లేదు. రాజకీ యంగా అంతా ఆయనే చూసుకున్నారు. కడపలో ఆయన గురించి తెలియనివారు కూడా లేరు. కానీ, ఆయన మరణం తర్వాత.. తొలిసారి ఆయన కుమార్తె సునీత తెరమీదికి వచ్చారు. అయితే.. తన తండ్రి కి న్యాయం జరిగితే చాలని తొలినాళ్లలో ఆమె కోరారు. కానీ, రాజకీయంగా దీనివెనుక అనేక అడ్డంకులు ఉన్నాయని గ్రహించినట్టు ఆమె చెప్పారు.
ఈ క్రమంలో వాటిని రాజకీయంగానే ఎదుర్కొనేందుకు ఎన్నికల బాట పట్టారు. అయితే.. తాను స్వయంగా పోటీ చేయకపోయినా.. షర్మిల పక్షాన మాత్రం ప్రచారం చేస్తున్నారు. అయితే.. ఎండకన్నెరగకుండా పెరిగిన సునీత.. ఇప్పుడు రోడ్లు పట్టుకుని తిరుగుతూ ఓట్లు అర్థించడం.. తన తండ్రికి న్యాయం చేయాలని కోరడం వంటివి చూస్తే.. పాపం.. సునీత!! అని మనసున్న వారికి ఎవరికైనా అనిపించకమానదు.

## ఇలా అయితే అవినాష్‌కు కష్టమే



అవినాష్ హంతకుడు.. వివేకా హత్య వెనుక ఉన్నది ఆయనే అంటూ షర్మిల, సునీత తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. మరోవైపు కడప లోక్‌సభ నియోజకవర్గంలో వైసీపీపై వ్యతిరేకత పెరుగుతోంది. ఇంకోవైపు ఈ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వైసీపీకి గడ్డు పరిస్థితులున్నాయనే టాక్ ఉంది. ఈ పరిస్థితుల్లో కడప ఎంపీ సీటును కాపాడుకోవడం వైఎస్ అవినాష్ రెడ్డికి కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఆయన రంగంలోకి దిగి పరిస్థితి మెరుగుపర్చే ప్రయత్నాలు చేసినా పెద్దగా ప్రయోజనం ఉండదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.2019 లోక్‌సభ ఎన్నికల్లో కడప ఎంపీగా అవినాష్ రెడ్డి గెలిచిన సంగతి తెలిసిందే. అయితే వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు కారకుడు అవినాష్ అంటూ వైఎస్ షర్మిల, సునీత తీవ్రంగా ఆరోపిస్తున్నారు. హంతకుడిని మరోసారి ఎలా గెలిపిస్తారంటూ కడప ప్రజలను ప్రశ్నిస్తున్నారు.న్యాయం చేయమంటూ కొంగుబట్టి మరీ అడుగుతున్నారు.దీంతో కడప లోక్‌సభ నియోజకవర్గంలో అవినాష్‌పై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అదే స్థానం నుంచి పోటీ చేస్తున్న ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల గ్రాఫ్ పెరుగుతోందని అంటున్నారు.మరోవైపు కడప లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ పరిస్థితి ఆశాజనకంగా లేదు. జమ్మలమడుగు అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డి తీరు వైసీపీకే నష్టం చేసేలా ఉందని టాక్. ఇక్కడ పార్టీ క్యాడర్‌ను పట్టించుకున్న పరిస్థితే లేదని చెప్పాలి. ఇక గండికోట జలాశయం ముంపు వాసులకు రూ.10 లక్షల నష్ట పరిహారం అందిస్తామని ఎన్నికలకు ముందు జగన్ ప్రకటించారు. కానీ ఇప్పటివరకూ ఇవ్వలేదు. ప్రొద్దుటూరులోనూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వ్యవహారంతో అక్కడ వైసీపీ ఒంటరయ్యే పరిస్థితి. మైదుకూరు, కమలాపురంలోనూ పరిస్థితి ఇంచుమించుగా ఇలాగే ఉంది. వెంటనే అవినాష్ రంగంలోకి దిగి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే మాత్రం షాక్ తప్పదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## కరీంనగర్ లో అనధికార కాంగ్రెస్ అభ్యర్థి..! డైలామాలో పార్టీ శ్రేణులు



పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమైనా కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది పార్టీ అధిష్టానం ఇంకా తేల్చలేదు. కానీ, కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాత్రం అనధికార అభ్యర్థిని పార్టీ శ్రేణులకు పరిచయం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కొందరు నాయకులు ఏకంగా వెలిచాల రాజేందర్ రావే అభ్యర్థి అని చెబుతు ప్రచారం సాగిస్తున్నారు. అధిష్టానం అభ్యర్థిని ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినప్పటికి రాజేందర్ రావును గెలిపించాలని పార్టీ నాయకులు మాట్లాడడం అభ్యర్థి విషయంలో క్లారిటీ లేక పార్టీ శ్రేణుల్లో కన్ఫ్యూజన్ నెలకొంది.అభ్యర్థిని వెంటనే ప్రకటించాలి
కరీంనగర్ లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు 14 మంది పోటీ పడగా చివరకు మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్ రావు పేర్లను డిల్లీకి పంపించారు. అభ్యర్థి విషయంలో కరీంనగర్ నాయకులతోపాటు రాష్ట్ర స్థాయి నేతల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో అభ్యర్థి ఎంపిక విషయంలో అధిష్టానం తర్జనభర్జన పడుతు అధికారికంగా అభ్యర్థిని ప్రకటించడంలో జాప్యం చేస్తుంది. అభ్యర్థి ఎంపికపై జరుగుతున్న జాప్యంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొనడంతో అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలిపే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిమగ్నమయ్యారు. కరీంనగర్ లో మార్నింగ్ వాక్ తో ప్రచారానికి శ్రీకారం చుట్టారు మంత్రి పొన్నం ప్రభాకర్. గురువారం నుంచి నాలుగు రోజులపాటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం మానకొండూర్, హుజురాబాద్ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించి అనధికార అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును పరిచయం చేశారు. అందరి మాదిరిగానే తాను సైతం కాంగ్రెస్ అభ్యర్థిని అధిష్టానం త్వరగా ప్రకటించాలని కోరుతున్నానని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు... ఎంపీ బండి సంజయ్ తల్లి గురించి చేసిన కామెంట్సే తమ ప్రధాన ఎజెండాగా ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు పొన్నం ప్రభాకర్. 4 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ గెలుపుకు దోహదపడుతాయని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ మతి మస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, ఐదేళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఎలాక్టోరల్ బాండ్ల విషయంలో మోడీ అవినీతిని ప్రోత్సహించే విధంగా మాట్లాడారని, బాండ్ల రూపంలో లంచం ఇస్తేనే శరత్ చంద్రారెడ్డికి బెయిల్ వచ్చిందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ లో విచారణ సాగుతుందని తెలిపిన పొన్నం, కేటిఆర్ పోన్ ట్యాపింగ్ విషయంపై రోజుకో విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడంలేదన్నారు. వేము రాముడుని ఆరాధిస్తాము..రాజకీయాలు చేయమని స్పష్టం చేశారు. బిజెపికి చిత్తశుద్ది ఉంటే మోడీ ఫోటోతో ఓట్లు అడగండి.. రాముని ఫోటోతో కాదన్నారు. ఐదేళ్లలో బీజేపీ, అంతకు ముందు బీఆర్ఎస్ ఎంపీలు కరీంనగర్ కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో మెజారిటీ సీట్లోలో కాంగ్రెస్ దే గెలుపని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆ ఇద్దరు అర్హులే- రాజేందర్ రావు
మానకొండూర్, హుజురాబాద్ లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశాలకు వెలిచాల రాజేందర్ రావు హజరు కాగ పార్టీ నాయకులు తమ ప్రసంగాల్లో అభ్యర్థి రాజేందర్ రావు అంటు ఆయనను బారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదికారికంగా అధిష్టానం ప్రకటించకపోవడంతో అభ్యర్థి ఎవరైనా చేతిగుర్తుకు ఓటు వేయించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా భావిస్తున్న రాజేందర్ రావు మాట్లాడుతు రెండు రోజుల్లో కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ అభ్యర్థిపై నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. టికెట్ ఆశిస్తున్న వారిలో తనతోపాటు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, తిన్మార్ మల్లన్న ఇద్దరు అర్హులేనని తెలిపారు. టికెట్ ఎవరికొచ్చినా పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని, కాంగ్రెస్ తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు సమయం వచ్చిందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

## భద్రాద్రిలో వైభవంగా శ్రీరామ మహా పట్టాభిషేకం,, రాజాధిరాజుగా దర్శనమిచ్చిన రామయ్య



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మహా పట్టాభిషేకం మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీరామ నామస్మరణల మధ్య ప్రధానాలయంలో ప్రత్యేక పూజలు అందుకున్న స్వామివారి కల్యాణ మూర్తులను ఊరేగింపుగా యాగశాల వద్దకు తీసుకొచ్చారు. శ్రీరామాయణ మహాక్రతువులో భాగంగా సామూహిక పారాయణం చేశారు. స్వర్ణ సార్వభౌమ వాహనంపై దేవదేవుడు మిథిలా మండపానికి రావడంతో ఆ ప్రాంతమంతా శ్రీరామనామ స్మరణతో మారుమోగింది. మహా పట్టాభిషేక విశిష్టతను వైదిక పెద్దలు వివరించారు. రాములవారి పట్టాభిషేక మహోత్సవానికి హాజరైన గవర్నర్ రాధాకృష్ణన్ తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దక్షిణ అయోధ్య భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని గవర్నర్ అన్నారు. శ్రీ సీతారాముల సేవలో తరించడం తన అదృష్టమన్నారు. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం, సుఖసంతోషాలతో ఉండేలా చూడటమే రామరాజ్య స్థాపన ఉద్దేశమని చెప్పారు. కాగా, అంతకు ముందు గవర్నర్ ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆ తర్వాత గవర్నర్ మిథిలా మండపానికి చేరుకుని మహాపట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇప్పుడు తులం బంగారం కొన్నవాళ్లు రేపు లక్షాధికారి!




మిడిల్ ఈస్ట్‌లో ఏర్పడిన ఉద్రిక్తతలు మన ఇంట్లో వేడి పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు సిద్ధమవుతున్న వాళ్లకు ఇదో బ్యాడ్ న్యూస్ అని చెప్పవచ్చు. కొన్ని నెలల నుంచి పెరుగుతూ వస్తున్న బంగారం పరుగు ఇప్పట్లో ఆగబోదంటున్నారు నిపుణులు. ఇప్పుడున్న ఔన్స్ రేటుపై మరో 25 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మిడిల్ ఈస్ట్‌లో ఉన్న పరిస్థితులు, బలహీనమైన మానిటరీ పాలసీ కారణంగా పసుపు లోహం పట్టు చిక్కడం లేదు. ఇప్పుడు అది మరింతగా పెరిగిపోతుందని సిటీ స్ట్రటజీసంస్థ అంచనా వేస్తోంది. గత వారం 2400 డాలర్ల మేర పెరిగిన ఔన్స్ బంగారం ధర 3000 దాటే సూచనలు స్పష్టంగా ఉన్నాయని అంటున్నారు ఆర్థిక నిపుణులు.

ఆరు నుంచి 18 నెలల్లో ఔన్స్ బంగారం ధర 3000డాలర్లకు చేరుతుందని సిటీ స్ట్రాటజీ సంస్థ చీఫ్ ఆకాష్ పేర్కొన్నారు. ఈ అంచనాతోనే తాము పెట్టుకున్న లక్ష్యాలను కూడా సవరించుకుందీ సంస్థ. 2024లో చేసిన అంచనాను 2350 డాలర్లకు 2025 నాటి ప్రైస్‌ను 2500కు సవరించుకుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తే 2024 ఏడాది చివరి నాటికి ఔన్స్ ధర 2500 డాలర్లుకు చేరుకుంటుందని అంటున్నారు.

ఇప్పుడు పసిడి పరుగుకు ఈ మధ్య అంతర్జాతీయంగా చోటు చేసుకున్న పరిణామాలు ఆజ్యం పోశాయి అంటున్నారు. రికార్డ్ ఈక్విటీ ఇండెక్స్ స్థాయిలతో సమానంగా పెరుగుతోంది. వీటన్నింటి ఫలితంగానే భవిష్యత్‌లో కూడా బంగారం రేట్ రాకెట్ మాదిరి దూసుకెళ్తుందని అంటున్నారు.

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో ప్రపంచంలో ఒక్కసారిగా భయం మొదలైంది. నిత్యవసరాల ముఖ్యంగా ఆయిల్ వంటి ధరలపై అనేక అనమానాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో సురక్షితమైన బంగారం లాంటి ఆస్తుల కొనుగోలు ఎక్కువైంది. అందుకే బంగారం ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి.

అంత కంటే ముందు నుంచే బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. మిడిల్ ఈస్టులో రాజకీయ పరిస్థితులతో ఆ పెరుగుదలో భారీ మార్పు కనిపిస్తోంది. అమెరికా ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్‌లను తగ్గిస్తుందనే అంచనాలు కూడా బంగారం రేట్ పెరుగుదలకు ఆజ్యం పోశాయి.

ఇవాళ ఔన్ బంగారం ధర 2,379.49 డాలర్లు ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 11.52 డాలర్ల పెరుగుదల కనిపించింది. కానీ ఇండియాలో మాత్రం బంగారం ధర మూడు వందల రూపాయలకుపైగా తగ్గింది. ప్రస్తుతం 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం 67వేల 650 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 330 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 73,800 రూపాయలు ఉంది.

## కొత్త ఇంట్లోకి డాక్టర్ బాబు.. కల నెరవేరిందన్న మంజుల పరిటాల




బుల్లితెరపై నటుడిగా నిరుపమ్ పరిటాలకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. ఈ మధ్య వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నాడు. నిరుపమ్ పరిటాలకు బుల్లితెరపై డాక్టర్ బాబుగా ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కార్తీకదీపం డాక్టర్ బాబుగా నిరుపమ్‌కు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ వచ్చింది. అయితే సోషల్ మీడియాను సైతం నిరుపమ్ పరిటాల, ఆయన భార్య మంజుల పరిటాల బాగానే వాడుతున్నారు. యూట్యూబ్ చానెల్, ఇన్ స్టాగ్రాం ఇలా అన్నింట్లోనూ మంజుల పరిటాల, నిరుపమ పరిటాల హంగామా చేస్తున్నారు. యూట్యూబ్ చానెల్ ద్వారా రకరకాల వీడియోలను చేస్తూ నిరుపమ్, మంజుల తమ తమ అభిమానుల్ని ఆకట్టుకుంటూ వచ్చారు. ఇక ఇప్పుడు ఈ జంట కొత్త ఇంట్లోకి వెళ్లింది.

ఎవరికైనా సరే సొంత ఇళ్లు అనేది ఓ కలగా ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకున్నట్టుగా మంజుల తెలిపింది.

శ్రీరామ నవమి సందర్భంగా కొత్త ఇంట్లోకి అడుగు పెట్టినట్టు చెప్పేసింది. ఈ మేరకు మంజుల షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మంజుల పరిటాల ఎప్పుడూ కూడా తమ పర్సనల్ విషయాలు, వెకేషన్‌లు, టూర్లకు సంబంధించిన అప్డేట్లను నెట్టింట్లో అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. నిరుపమ్ ఎక్కువ యాక్టివ్‌గా ఉండకపోయినా.. మంజుల మాత్రం మన డాక్టర్ బాబుకి సంబంధించిన అప్డేట్లను నెట్టింట్లో వదులుతూ ఉంటుంది. ఇక నిరుపమ్ పెట్టే క్యాప్షన్స్, వేసే పంచ్‌లకు అందరూ ఫిదా అవుతుంటారు. ఇక నిరుపమ్ ఇలా కొత్త ఇంట్లోకి వెళ్లడంతో అభిమానులంతా కంగ్రాట్స్ చెబుతున్నారు.

## విశాలంగా, విలాసవంతంగా ఉండాలి - ఇప్పుడిదే ట్రెండ్



కుష్‌మన్ వేక్‌ఫీల్డ్ నివేదిక ప్రకారం... లగ్జరీ అపార్ట్‌మెంట్ల డిమాండ్‌లో దిల్లీ-ఎన్‌సీఆర్ దేశంలోని ఇతర మార్కెట్‌ల కంటే ముందుంది. 2024 మార్చి త్రైమాసికంలో (జనవరి 01 నుంచి మార్చి 31 వరకు, మొత్తం 3 నెలల కాలం), దిల్లీ-ఎన్‌సీఆర్‌లో రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రారంభించిన కొత్త ప్రాజెక్టుల్లో 61 శాతం లగ్జరీ అపార్ట్‌మెంట్లే ఉన్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్ మార్కెట్‌లో లగ్జరీ ఇళ్లకు డిమాండ్ బలంగా ఉందని ఇది నిరూపిస్తోంది. ముంబై, బెంగళూరులో.. మొత్తం కొత్త లాంచ్‌ల్లో లగ్జరీ అపార్ట్‌మెంట్ల వాటా వరుసగా 26 శాతం, 19 శాతం.

### ఖరీదైన ఇళ్ల కేటగిరీ

కుష్‌మన్ వేక్‌ఫీల్డ్ నివేదిక ప్రకారం, చదరపు అడుగు ధర కనీసం రూ.15 వేలు ఉన్న ఇళ్లను లగ్జరీ హౌసింగ్ కేటగిరీలోకి చేరాయి. మన దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో లగ్జరీ అపార్ట్‌మెంట్ల విక్రయాలు పెరిగాయని, దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఇది అత్యధికంగా ఉందని ఆ రిపోర్ట్ చెబుతోంది. ఒక స్థిరాస్తి సంస్థ లగ్జరీ అపార్ట్‌మెంట్‌లను లాంచ్ చేయగానే, తక్కువ సమయంలోనే ఒక్కటి కూడా మిగలకుండా హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి.

### కొవిడ్ తర్వాత కొత్త ట్రెండ్

కరోనా మహమ్మారి నుంచి ప్రజల ఆలోచన తీరు మారిందని, ఇళ్ల కొనుగోళ్లలో కొత్త ధోరణి కనిపిస్తోందని, ఎక్కువ మంది వినియోగదార్లు లగ్జరీ విభాగంలోకి వస్తున్నారని రిపోర్ట్‌లో ఉంది. దాదాపు అన్ని నగరాల్లో ఇదే ట్రెండ్ కనిపిస్తోంది.

దిల్లీ-ఎన్‌సీఆర్‌లో రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రారంభించిన కొత్త ప్రాజెక్టుల్లో 61 శాతం లగ్జరీ అపార్ట్‌మెంట్లే ఉన్నాయి.

మన దేశంలో, రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్‌లా హైవే మీద దూసుకుపోతోంది. నివాసాల విషయంలో గత నాలుగైదు ఏళ్లుగా వచ్చిన మార్పులు చూస్తే ఆశ్చర్యపోకతప్పదు. ఎందుకంటే.. చౌక/అందుబాటు ధరల ఇళ్ల ? అమ్మకాలు ఏటికేడు తగ్గుతున్నాయి. మరోవైపు, ఖరీదైన/విలాసవంతమైన ఇళ్లకు డిమాండ్ బలంగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో ఈ ట్రెండ్ చాలా స్పష్టంగా కనిపిస్తోంది. దిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఖరీదైన ఇళ్లకు డిమాండ్

2019లో, అహ్మదాబాద్‌లో లగ్జరీ అపార్ట్‌మెంట్ల విక్రయం 6 శాతం మాత్రమే ఉండగా, 2024 నాటికి ఆ వాటా 38 శాతానికి పెరిగింది. గత 5 సంవత్సరాల్లో, విలాసవంతమైన గృహాల విక్రయాలు బెంగళూరులో 11 శాతం నుంచి 19 శాతానికి, చెన్నైలో 9 శాతం నుంచి 28 శాతానికి, హైదరాబాద్‌లో 42 శాతం నుంచి 53 శాతానికి పెరిగాయి.

### ప్రాప్‌టైగర్ రిపోర్ట్

హౌసింగ్ బ్రోకరేజ్ సంస్థ ప్రాప్‌టైగర్ గత వారం రిలీజ్ చేసిన రిపోర్ట్‌లో ఇలాంటి విషయాలే వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం, మార్చి త్రైమాసికంలో లగ్జరీ ఇళ్లకు డిమాండ్ పెరిగింది, అందుబాటు ధరల గృహాలకు డిమాండ్ తగ్గింది. ఆ రిపోర్ట్ ప్రకారం, మార్చి త్రైమాసికంలో రూ.45 లక్షల నుంచి రూ.75 లక్షల కేటగిరీలోని ఇళ్ల విక్రయాలు 26 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. అదే కాలంలో, రూ.75 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రేటు ఉన్న ఇళ్ల వాటా 12 శాతం నుంచి 15 శాతానికి పెరిగింది. కోటి రూపాయల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా మొత్తం అమ్మకాల్లో 37 శాతానికి పెరిగింది. ఏడాది క్రితం 24 శాతంగా ఉంది. అదే సమయంలో, మొత్తం విక్రయాల్లో సరసమైన గృహాల వాటా 22 శాతానికి తగ్గింది. రూ.25 లక్షల లోపున్న ఇళ్ల వాటా మొత్తం విక్రయాల్లో 5 శాతంగా ఉంది. రూ.25 లక్షల నుంచి రూ.45 లక్షల మధ్య ధర ఉన్న ఇళ్ల వాటా 17 శాతానికి తగ్గింది.

## ట్రోలింగ్ దెబ్బకు భయపడ్డాడా?.. అకౌంట్ క్లోజ్ చేసిన యువన్ శంకర్ రాజా!




సోషల్ మీడియాలో ప్రస్తుతం పాజిటివ్ కంటే నెగెటివ్ ఎక్కువగా కనిపిస్తోంది. మరీ ముఖ్యంగా సెలెబ్రిటీల మీద ఎక్కువగా ట్రోలింగ్ జరుగుతోంది. ఇక కొత్త సినిమా కంటెంట్ బయటకు వస్తే చాలు పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. విజయ్ గోట్ మూవీ నుంచి విడుదలైన విజిల్ పోడు పాట ఎంతగా చర్చలకు దారి తీసిందో అందరికీ తెలిసిందే. ఇన్ని రోజులు విజయ్ అనిరుధ్ కాంబోని చూసి అంతా ఎంజాయ్ చేశారు. విజయ్ ఎంట్రీ కోసం అనిరుధ్ ఎంతో స్పెషల్ సాంగ్స్ ఇచ్చేవాడు. వాటిని యువన్ శంకర్ రాజా మ్యాచ్ చేస్తాడా? అని అంతా అనుకున్నారు. విజిల్ పోడు పాట అన్ని రికార్డులను బ్రేక్ చేసింది. అయితే ఆ రికార్డులు విజయ్ ఫ్యాన్ బేస్ వల్ల వచ్చింది కానీ.. యువన్ అందించిన పాట గొప్పదనం కాదని నెట్టింట్లో చర్చలు మొదలయ్యాయి. పాట ఏమంత గొప్పగా లేదని ట్రోలింగ్ జరిగింది. దీంతో యువన్ శంకర్ హర్ట్ అయ్యాడని, అందుకే ఇన్ స్టా అకౌంట్‌ను క్లోజ్ చేశాడని తమిళ మీడియా వార్తలు రాసుకొచ్చింది. దీనిపై యువన్ క్లారిటీ ఇచ్చాడు. టెక్నికల్ సమస్య వల్లే తన ఇన్ స్టాగ్రాం ఓపెన్ అవ్వడం లేదని, తన మీద ప్రేమను చూపిస్తూ ఉన్న ప్రతి ఒక్కరికి థాంక్స్ అని క్లారిటీ ఇచ్చాడు. అంటే ట్రోలింగ్‌కు భయపడి పారిపోయానని అనుకోకండంటూ కౌంటర్లు వేశాడని ఫ్యాన్స్ ట్వీట్లు వేస్తున్నారు. యువన్ శంకర్ రాజా వేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. దీంతో యువన్ ఇన్ స్టా అకౌంట్‌ను డిలీట్ చేశాడనే వార్తలకు ఫుల్ స్టాప్ పడుతుందో లేదో చూడాలి.

## రెండు హిట్టు టైటిల్స్‌ను కలిపి పెట్టారే.. ఆది కొత్త మూవీ అప్డేట్ ఇదే




ఆది సాయి కుమార్ తాజాగా తన కొత్త సినిమా అప్డేట్ ఇచ్చాడు. చుట్టలబ్బాయ్ అంటూ వీరభద్రం, ఆది కాంబోలో వచ్చిన చిత్రం బాగానే ఆడింది. ఇక మళ్లీ ఇన్ని రోజులకు వీరి కాంబోలో ఓ సినిమా వచ్చేందుకు రెడీ అయింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలు గురువారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దిల్ రాజు, అనిల్ రావిపూడి వంటి వారు హాజరయ్యారు. కృష్ణ, బృందావనం అనే రెండు సినిమాలు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద బాగానే ఆడాయి. మంచి లాభాల్ని తెచ్చి పెట్టాయి. ఇక ఇప్పుడు ఈ రెండు టైటిల్స్‌ను కలిపి కృష్ణ ఫ్రమ్ బృందావనం అనే టైటిల్‌ను ఆది సాయి కుమార్ పెట్టేసుకున్నాడు. కృష్ణ ఫ్రమ్ బృందావనం అనే సినిమాలో ఆది హీరోగా, దిగంగనా సూర్య వంశీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. వీరభద్రం దర్శకుడిగా.. నరసింహా, శ్రీనివాస్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాబోతోన్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందించనున్నారు. ఆది, అనూప్ కాంబోలో ఇది వరకు ప్రేమ కావాలి, లవ్ లీ, సుకుమారుడు వంటి హిట్ చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఆది, వీరభద్రం, అనూప్ రూబెన్స్ కాంబోలో రాబోతోన్న ఈ మూవీ పూజా కార్యక్రమాల్లో ముహూర్తపు సన్నివేశానికి దిల్ రాజు క్లాప్ కొట్టగా.. స్క్రిప్ట్‌ని అందజేస్తూ సాయి కుమార్ కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. ఫస్ట్ షాట్‌కి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇక ఈ కార్యక్రమం అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. కుటుంబ కథా చిత్రం రాబోతోందని, అందరూ నవ్వుకునేలా, ఫ్యామిలీతో చూడదగ్గ చిత్రంగా రాబోతోందని చెప్పుకొచ్చారు. కృష్ణ, బృందావనం అనే రెండు మంచి టైటిల్స్‌తో రాబోతోందంటూ, ఈ మూవీ పెద్ద సక్సెస్ అవ్వాలంటూ సాయి కుమార్ ఆశీర్వదించాడు. ఈ సినిమా ప్రారంభోత్సవం, అనూప్ రూబెన్స్ పుట్టిన రోజు ఒకే నాడు కావడం ఆనందంగా ఉందని చిత్రయూనిట్ తెలిపింది.

## ఐపీఎల్‌లో ఆ రూల్ నాకు నచ్చలేదు: రోహిత్ శర్మ



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గత సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీంతో ప్రతీ జట్టు కూడా మ్యాచ్ సందర్భంగా అవసరాన్ని బట్టి ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఆడించే అవకాశం ఉంటుంది. ఫలితంగా జట్టులోని మొత్తం ఆటగాళ్ల సంఖ్య 12కు చేరుతుంది. గత సీజన్‌లో కంటే కూడా ఈసారి ఇంపాక్ట్ ప్లేయర్.. ఈసారి ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తున్నాడు. కీలక సమయంలో జట్టులోకి వచ్చి.. మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నాడు.

గత సీజన్‌తో పోలిస్తే ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ఆయా జట్లు సమర్థంగా ఉపయోగిస్తున్నాయి. ఒకవేళ ఛేజింగ్‌లో అదనపు బ్యాటర్ అసరమైతే.. బౌలర్ స్థానంలో లేదా అప్పటికే ఔట్ అయిన బ్యాటర్ స్థానంలో మరో బ్యాటర్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. బౌలింగ్ జట్టు కూడా తమ అవసరాన్ని బట్టి ఉపయోగించుకోవచ్చు. ఈ రూల్.. ఐపీఎల్ ఆటతీరునే మార్చేసిందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ జట్టుకు అదనంగా ఓ బౌలర్ లేదా బ్యాటర్ అందుబాటులో ఉంటున్నాడని చెప్పుకొస్తున్నారు. గత సీజన్ నుంచి అమల్లో ఉన్న ఇంపాక్ల్ ప్లేయర్ రూల్ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు మాత్రం నచ్చలేదట. ఈ విషయాన్ని అతడే ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించాడు. ఇందుకు గల కారణాన్ని సైతం చెప్పుకొచ్చాడు. 'నా దృష్టిలో ఇంపాక్ల్ ప్లేయర్ రూల్ అనేది ఆల్ రౌండర్ల అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది. ఎందుకంటే క్రికెట్ ఆడాల్సింది 12 మందితో కాదు 11 మందితో. నా వరకు అయితే ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ నచ్చలేదు. ప్రేక్షకులను మరింత వినోదం పంచేందుకు ఈ రూల్ తీసుకొచ్చారు' అని రోహిత్ అన్నాడు. 'వాస్తవానికి క్రికెట్ కోణంలో ఆలోచిస్తే.. నేను మీకు ఇందుకు గల కారణాన్ని సైతం చెబుతా. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌తో జట్టులో అదనపు బౌలర్ ఉండటంతో.. వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబె లాంటి ఆల్ రౌండర్లు బౌలింగ్ చేయడం లేదు. చేసే అవకాశం రావడం లేదు. ఇది టీమిండియాకు ఏమాత్రం మంచిదికాదు' అని రోహిత్ శర్మ అన్నాడు. రోహిత్ శర్మ వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదికగా పలువురు సమర్థిస్తున్నారు. రోహిత్ చెప్పింది నిజమే అని కామెంట్లు చేస్తున్నారు. ఆ రూల్‌ను తీసివేయాలని కోరుతున్నారు.

ఇక ఈ ఏడాది జూన్‌లో అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఇందులో భాగంగా టోర్నీలో ఆడబోయే భారత జట్టును ఈ నెల చివరి వారంలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ జట్టులో ఎవరెవరు ఉంటారు? ఎవర్ని పక్కనబెడతారు? అనే విషయాలు ఉత్కంఠగా మారాయి. దీనిపై పూర్తి క్లారిటీ రావాలంటే మరో 10 రోజులు ఆగాల్సిందే!

## అశుతోష్ పోరాటం వృథా.. ఉత్కంఠ మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో పంజాబ్‌పై ముంబై విజయం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో ముంబై ఇండియన్స్ జట్టు మూడో విజయాన్ని సాధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ మ్యాచులో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసి 192/7 పరుగులు చేసిన ముంబై.. అనంతరం పంజాబ్‌ను 183 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ ఫలితంతో ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మూడో విజయాన్ని, పంజాబ్ ఐదో ఓటమిని నమోదు చేసింది. 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు.. ఆదిలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 2, గెరాల్డ్ కొయెట్జీ 2 వికెట్లతో చెలరేగడంతో 2.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. సామ్ కర్రన్ (6), ప్రభ్ సిమ్రాన్ సింగ్ (0), రిలీ రూసో (1), లియామ్ లివింగ్ స్టోన్ (1)లు ఔట్ అయ్యారు. దీంతో పంజాబ్ ఓటమి ఖాయమని అంతా భావించారు. కానీ ఈ సీజన్‌లో విశేషంగా రాణిస్తున్న శశాంక్ సింగ్ (25 బంతుల్లో 41 రన్స్), అశుతోష్ శర్మ (28 బంతుల్లో 61 రన్స్) చేయడంతో అనూహ్యంగా పంజ్ కింగ్స్ పోటీలోకి వచ్చింది. ఓ దశలో 16 ఓవర్లకు 165/7తో నిలిచింది. క్రీజులో అశుతోశ్ శర్మ ఉండటంతో పంజాబ్ గెలిచేలా కనిపించింది. కానీ 17వ ఓవర్ వేసిన బుమ్రా కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చాడు. దీంతో చివరి 3 ఓర్లలో పంజాబ్‌కు 25 పరుగులు అవసరమయ్యాయి. కానీ 18 ఓవర్ తొలి బంతికే అశుతోష్ శర్మ ఔట్ కావడంతో పంజాబ్ ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అప్పటికే బ్యాటర్లంతా ఔట్ కాగా.. హర్‌ప్రీత్ బ్రార్, రబాడా కూడా ఔట్ కావడంతో పంజాబ్ కథ ముగిసింది. విజయానికి 9 పరుగుల దూరంలో నిలిచిపోయింది. 19.1 ఓవర్లలో పంజాబ్.. 183 పరుగులకు ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 3, గెరాల్డ్ కొయెట్జీ 3, ఆకాశ్ మధ్వాల్ 1, హార్దిక్ పాండ్యా 1, శ్రేయస్ గోపాల్ 1 వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 192/7 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (53 బంతుల్లో 78 రన్స్), రోహిత్ శర్మ (25 బంతుల్లో 36 రన్స్), తిలక్ వర్మ (18 బంతుల్లో 34 రన్స్) రాణించారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 3 వికెట్లు, సామ్ కర్రన్ 2 వికెట్లు, కగిసో రబాడ 1 వికెట్ పడగొట్టారు.